


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 288, పేజీలు - 08

మంగళవారం, జనవరి 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati






తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్

# గ్రేటర్‌పై ఆపరేషన్ హస్తం

## - వర్కవుట్ అవుతుందా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఊరట దక్కింది ఏదైనా ఉంది అంటే అది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే. ఇక్కడ కాంగ్రెస్ కేవలం ఒక్కస్థానంలో మాత్రమే విజయం సాధించింది. దీంతో హస్తం పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చినా గ్రేటర్‌పై పట్టు చిక్కలేదు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు గ్రేటర్‌పై ఫోకస్ పెట్టారు. సైలెంట్‌గా ఆపరేషన్ హస్తం షురూ చేసినట్లు కనిపిస్తోంది. బలమైన క్యాడర్ ఉన్న లీడర్లను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే మర్యాదపూర్వక భేటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సీఎంను కలిసే గ్రేటర్ నేతల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది.

### రాజధానిపై పట్టు కోసం..


కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్‌పై పట్టు ఇప్పుడు చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌లో గుర్తింపు దక్కని బలమైన నేతలను కాంగ్రెస్ ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోసం సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌ను కలిశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమైంది. కృష్ణారెడ్డి బాటలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు హస్తం గూటికి చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన భార్య, వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, తీగల కృష్ణారెడ్డి కోడలు రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డితోపాటు పలువురు కీలక నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం చూసుకుంటున్నట్లు తెలుస్తోంది.

### ఎన్నికలకు ముందే 'పట్నం' ప్రయత్నం

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే చివరి నిమిషంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ విషయం తెలుసుకుని ఆయనకు హుటాహుటిన మంత్రి పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరలేదు. తాజాగా మరోమారు ఆయన హస్తం నేతలతో టచ్‌లోకి వెళ్లారు. చేవెళ్ల ఎంపీ టికెట్ మహేందర్‌రెడ్డికి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కూడా సీఎం రేవంత్‌ను కలిశారు. ఆయన సీఎంను కలవడంపై భిన్నంగా

# 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోదీ

## - విద్యార్థులకు ప్రధాని సూచనలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు ప్రధాని మోదీ సోమవారం పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని ఐటీపీవో, భారత్ మండపం టౌన్‌హాల్‌లో సోమవారం (జనవరి 29) పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రధాని మోదీ సంభాషించారు. ఏడేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మోదీ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రధాని పలు సలహాలు, సూచనలిచ్చారు.

### పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోదీ ఏమన్నారంటే.?

- పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచ కూడదన్నారు. విద్యార్థులు తమపై ఎలాంటి ఒత్తిడి లేకుండా చూసుకోవాలి.

కొన్నిసార్లు పిల్లలు తమ స్థాయికి తగ్గట్టు రాణించలేకపోతున్నారని ఒత్తిడికి లోనవుతారు. ప్రిపరేషన్ సమయంలో చిన్న చిన్న లక్ష్యాలను ఏర్పరుచుకుని, క్రమంగా మీ పనితీరును మెరుగు పరుచుకోవాలి. తద్వారా పరీక్షలు బాగా రాయగలరు.

మీ పిల్లలను మరొకరితో పోల్చకూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో విద్యార్థులు ప్రతికూల

# ఎన్నికల వరాలపై జగన్ కసరత్తు

## - మహిళలకు ఉచిత ప్రయాణం, రుణమాఫీ, ఐఆర్.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ వైనాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్నారు. పార్టీ అభ్యర్థుల ఎంపికపై ముఖ్యమంత్రి కసరత్తు తుది దశకు చేరింది. ఈ రోజు లేదా రేపు ఇంచార్జ్ మార్పుల చివరి జాబితా విడుదల చేసే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఎన్నికల్లో మహిళలు, ఉద్యోగులు, రైతులు లక్ష్యంగా కీలక నిర్ణయాల దిశగా ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 31న జరిగే మంత్రివర్గంలో ఆమోదం దిశగా సమావేశ అజెండా పై సీఎం జగన్ నేరుగా సమీక్ష చేయటం ఆసక్తి కరంగా మారుతోంది.

### కీలక నిర్ణయాలు

ముఖ్యమంత్రి జగన్ మరోసారి

# అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

- వైద్య ఆరోగ్య శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- వైద్య కళాశాలలున్న చోట నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలు
- ఆరోగ్యశ్రీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీ ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ అధికారులతో చర్చించారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందని

# 'సాక్షి'లో నాక్కూడా వాటా ఉంది

## - వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు



**కడప (ప్రశ్న న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటి వరకు వైఎస్సార్ కాంగ్రెస్ వర్సెస్ టీడీపీ, జనసేన, బీజేపీ మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల ఎంటర్ అవటంతో రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు జగన్‌పై షర్మిల కూడా పదునైన విమర్శలు సంధిస్తున్నారు. తన



# కాంగ్రెస్ ఐదేళ్లు అధికారాన్ని నిలబెట్టుకుంటుందా? లేదా?

## - కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

- రైతు భరోసా ఇచ్చామని సీఎం రేవంత్ అంతర్జాతీయ వేదికలపై అబద్ధం చెప్పారని విమర్శ
- ఇప్పటి వరకు రైతు బంధు కూడా పడలేదన్న కేటీఆర్
- అధికారంలో ఉన్నామనే విషయాన్ని మరిచి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే బట్టలిప్పి నిలబెడతామని హెచ్చరిక

# అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

## - కేటీఆర్‌కు బండి సంజయ్ కౌంటర్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీజేపీ నేత బండి సంజయ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చారు. హిందూమతం గురించి బండి సంజయ్ కు రాజకీయాలెందుకు, మఠం పెట్టుకుంటే సరిపోతుంది కదా అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో రిప్లై ఇచ్చారు. "24 గంటలు తాగి పండే మీ అయ్యకు సీఎం పదవెందుకు? బార్ పెట్టుకుంటే చాలదా? నిత్యం మసీదులు, ముస్లింలని మాట్లాడే నీకు రాజకీయాలెందుకు మసీదు ఏర్పాటు చేసుకుంటే సరిపోదా?" అంటూ మండిపడ్డారు.

# రాష్ట్రంలో ఆకుకూరలు లేకున్నా గంజాయి దొరుకుతుంది

## - ఎన్నికల తర్వాత వైసీపీ ఖాళీ అవుతుందన్న చంద్రబాబు



**రాజమండ్రి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎన్నికలు అయిపోగానే వైసీపీ ఖాళీ అవుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో సోమవారం నిర్వహించిన 'రా.. కదలిరా' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైసీపీలో తిరుగుబాటు మొదలైందని.. ఆ పార్టీ నుంచి పోటీ చేయాలంటేనే ఎమ్మెల్యేలంతా భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఐదేళ్లలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ఏనాడూ శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు. వైసీపీని గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని.. త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ - జనసేన గెలుపును ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు.

### అదే వారికి చివరి రోజు

వైసీపీ నేతలు నడిరోడ్డుపైనే మహిళలను వేధిస్తున్నారని.. వారి జోలికి వస్తే వైసీపీకి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజల కోసం వైసీపీ నేతల మాటలు భరిస్తున్నామని అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోందని.. ఆ ఉన్మాది పాలనలో అందరం బాధితులమేనని చెప్పారు. సీఎం జగన్ అన్ని వర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. 'ఉద్యోగం అడిగితే గంజాయి ఇస్తున్నారు. ఆకు కూరలు దొరకడం లేదు కానీ రాష్ట్రమంతా గంజాయి దొరుకుతుంది. దానికి

# రేవంత్ సర్కార్ 'ఆపరేషన్ పవర్' షురూ

## - 11 మంది డైరెక్టర్ల తొలగింపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముందు నుంచి వివాదాస్పదమవుతోన్న విద్యుత్ శాఖపై పూర్తి ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ ఆయా సంస్థల డైరెక్టర్లపై వేటు వేసింది. అక్రమంగా

# తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

## - జయశంకర్ వర్శిటీ ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో ఆధారంగా సుమోటోగా స్వీకరించింది. తెలంగాణకు సర్కార్ నోటీసులు జారీ చేసింది. హైకోర్టు నిర్మాణం కోసం జయశంకర్ విశ్వవిద్యాలయం భూములను ప్రభుత్వం కేటాయించింది. దీన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 25న

# శ్రీశైలం దేవస్థానము వైద్యశాలకు బయోకెమిస్ట్రీ అనలైజర్ మిషన్, పలు రకాల మందులు అందజేత




శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)శ్రీ గల్లా గుండయ్య, రాణి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, సికింద్రాబాద్ వారు బయోకెమిస్ట్రీ అనలైజర్ మిషన్ మరియు పలు రకాల మందులను విరాళంగా అందజేశారు. ఈ మేరకు వసతివిభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు వీటిని అందజేశారు.కాగా బయోకెమిస్ట్రీ అనలైజర్ మిషన్ ద్వారా కిడ్నీ, షుగరు, కొలస్ట్రాల్, కామేర్లు, ఎలక్ట్రోలైట్స్, లివరకు సంబంధించి తదితర రక్త పరీక్షలు చేయవచ్చునని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.1,63,412లు ఉంటుందని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లు సూర్య, బాలాజీ శ్రవణ్, విశ్రాంత ల్యాబెక్నిషియన్ రాఘవేంద్రుడు, సంబంధిత గుమాస్తా కె. నాగేంద్రం, దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రం లో అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కు భీమవరం వాస్తవ్యులు రామకృష్ణ 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు బి. శ్రీనివాసులు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## శ్రీశైల క్షేత్రం లో గోసంరక్షణ కు రూ, 5 లక్షలు విరాళం



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి సికింద్రాబాద్ వాస్తవ్యులు గల్లా గుండయ్య 5,00,000/-విరాళాన్ని ఆలయ ప్రజా సంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## శ్రీశైల క్షేత్రం లో గోసంరక్షణ కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి చెన్నై వాస్తవ్యులు రమేష్ రెడ్డి 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు ఏ. నాగరాజు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## శ్రీశైల క్షేత్రం లో అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కు ఖమ్మం వాస్తవ్యులు శివరామకృష్ణ 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు ఏ. నాగరాజు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

# శ్రీశైలం దేవస్థానానికి బంగారం, వెండి పుష్పాలు సమర్పణ







శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)హైద్రాబాద్ వాస్తవ్యులు మురళి, కుటుంబసభ్యులతో కలిసి బంగారు మరియు వెండి పుష్పాలను దేవస్థానమునకు సమర్పించారు. ఆలయప్రాంగణములో ఈ బంగారు, వెండి పుష్పాలను వసతివిభాగం సహాయకార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, పర్యవేక్షకులు స్వాములుకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ 82 గ్రాములతో 8 నెంబర్లు తామర పువ్వు డిజైన్ కలిగిన పుష్పాలు మరియు 40 గ్రాములతో 110 నెంబర్లు గల వెండి చిన్న పుష్పాలను సుమారు రూ. 5.45 లక్షలతో తయారు చేయించినట్లు తెలిపారు. ఈ సమర్పణ అనంతరం దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా దుర్గాప్ప గారి అశోక్ గౌడ్




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాలకవర్గ సభ్యులు మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా ఆరుగురు బిజెపి కౌన్సిలర్లు ఎన్నికలకు రాకపోవడంతో బిఆర్ఎస్ కు మెజారిటీ 9 మంది కౌన్సిలర్ ఉండగా ఎక్స్ అఫీషియో సభ్యులైన నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీలు వెంకట్రాంరెడ్డి, యాదవ రెడ్డి, మద్దతు పలకడంతో సంపూర్ణ మెజార్టీ బిఆర్ఎస్ కు రావడంతో ఎన్నికల అధికారి తూప్రాన్ కమిషనర్ వేణుగోపాల్ సమక్షంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అశోక్ గౌడ్ కు అందజేశారు ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి , ఎమ్మెల్సీలు వెంకట్రాంరెడ్డి, యాదవ రెడ్డి , తన సహచరులైన మున్సిపల్ కౌన్సిలర్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు నా బాధ్యతను సంపూర్ణంగా వ్యవహరిస్తానని నాకు ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి నాయందు సహాయ సహకారాలు అందిస్తానని నర్సాపూర్ నూతన మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ తెలిపారు.

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం



రాయికల్(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా లోని రాయికల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పై జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు అవిశ్వాస తీర్మానం అందజేసిన కౌన్సిలర్లు. రాయికల్ మున్సిపల్ లో మొత్తం 12 మంది కౌన్సిలర్లు ఉండగా 8 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ఇచ్చినారు.అనుహ్య పరిణామాల మధ్య తెరాస పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు అధికారం పోవడంతో బహిర్గతమయ్యాయి అభివృద్ధి పనులలో వివక్ష వలన అవిశ్వాస తీర్మానానికి దారితీసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు గతంలో జగిత్యాల శాసనసభ్యుల దృష్టికి అనేకసార్లు తీసుకవెళ్లినప్పటికీ సయోధ్య చేకురక పోవడంతో అవిశ్వాస తీర్మానానికి తెర లేచించింది అని విశ్వసనీయ సమాచారం

# శ్రీశైలం దేవస్థానం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పరిశీలన



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ రెడ్డివారి చక్రపాణిరెడ్డి శ్రీశైలక్షేత్రపరిధిలో పలుచోట్ల పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.ఈ పరిశీలనలో అన్నదానం, లడ్డు పోటు, మల్లికార్జునసదన్, టూరిస్ట్ బస్టాండ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు చెత్తా చెదారాలను తొలగిస్తుండాలన్నారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను విధిగా పరిశీలిస్తుండాలన్నారు. ఎక్కడైనా మరమ్మతులు అవసరమైనప్పుడు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ క్షేత్రంలోని పలుచోట్ల డివైడర్లకు రంగులు వేయాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జి. మురళీధరరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ/సి) పి.చంద్రశేఖరశాస్త్రి, పర్యవేక్షకులు కె. అయ్యన్న, అసిస్టెంట్ ఇంజనీర్లు భవన్, రంగప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సీ ఎం ఆర్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు,

### మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తాము , రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో అధిక శాతం సీ ఎం ఆర్ పెండింగ్ వున్నా మిల్లుల యజమాన్యులతో మిల్లుల వారీగా సోమవారం %×ఋజ% లోని సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం జిల్లా కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారుఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన గడువు ఈ నెల 31 వరకు అవకాశం ఇచ్చిందని , అప్పటి లోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ ఆర్ యాక్ట్ క్రింద స్థిర చర ఆస్తులు జప్తు చేయడమే కాకుండా , క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు . నెలలు గడుస్తున్నా మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తామని హెచ్చరించారు . సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు. రైతుల నుండి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరు లోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని కరాఖండీగా తేల్చిచెప్పారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీ.ఎం.ఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్ణీత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్ధ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరు లోపు ఎఫ్ సీ ఐ కి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. అవసరమైతే ప్రైవేట్ ధాన్యం మిల్లింగ్ కు విరామం ఇచ్చి, సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో బాయిల్డ్ రైస్ నిల్వలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , డి సి ఎస్ ఓ బ్రహ్మారావు , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారు...

### కేటీఆర్ కు కల్వకుంట్ల వ్యాధి సోకింది

### ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

### మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజుద్దిన్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ అసెంబ్లీ ఎన్నికల్లో భారాస కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన..ఆపార్టీ నేతలు ఇంకా అధికార భ్రమలో ఉన్నారని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులే అయిన విషయాన్ని మరిచి తమ ప్రభుత్వం పై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ మెదక్ బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, మ్యాకల రవి అన్నారు. వారు మెదక్ లో విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న భారాస గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒకటి హామీలను అమలు చేయలేదని, దళితుడిని సీఎం చేస్తామన్న హామీని విస్మరించారని దుయ్యబట్టారు. కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, నాణ్యత లోపాలు బయట పడుతున్న..

వాటి పై భారాస నేతలు నోరు మెదపక పోవడం శోచనీయమన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు మాత్రమే అయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన భారాస నాయకులు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.మాజీ మంత్రి కేటీఆర్ కు కల్వకుంట్ల వైరస్ సోకినట్టు ఉందని, ఈ వ్యాధి సోకిన వారు పిచ్చి పిచ్చి గా మాట్లాడడం. బూతులు తిట్టడం... పచ్చి అబద్ధాలు మాట్లాడడం. వాపును చూసి బలుపు అనుకోవడం, కోడి గుడ్డు మీద ఈకలు పీకడం. భ్రమలో బ్రతకడం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. ఈ వ్యాధి సోకిన వారి నుంచి రాష్ట్ర ప్రజలు సామాజిక దూరం పాటించాలని సూచించారు.

# పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు.

- అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- గంజాయి, డర్గ్స్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- గ్రామాలలో సీసీ కెమెరాల ఆవశ్యకత
- ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- జిల్లా ఎస్పీ బాలస్వామి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ఎస్పీ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా వివిధ పోలీసు స్టేషన్ ల పరిధిలో మెదక్ జిల్లా మేలు కొలుపు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరస్వతి కాన్వెంట్ హై స్కూల్లో విద్యార్ధిని విద్యార్థులకు గంజాయి, డర్గ్స్,మత్తు పదార్థాలు వాటి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, పోలీస్ చట్టాల గురించి ప్రజలకు పాటల, %జజు×=% (దొంగతనం ఫోన్ల రికవరీ) మొదలైన వాటి గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం వారు మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి, మీకు %శ్రీశ్యుఅం% ఇస్తామని, తక్కువ ధరకే ఆన్లైన్ లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతాయని కాబట్టి అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే పోలీసు వారి డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని ఎవరైనా గుట్కాలు గంజాయి అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలపాలని, వాహనదారులు రోడ్డుపై వెళ్తున్నప్పుడు పరిమిత వేగంలో వెళ్లాలని తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితుల పై పాటల రూపంలో మాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ సి.ఐ. శ్రీ.వెంకట్ , కళా బృందం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సురేందర్ , హెూమ్ గార్డ్స్ జనార్ధన్ , ఇసాక్ విఠల్ , షీ టీం బృందం, స్కూల్ హెచ్ఎం సుమిత్ర ప్రభాకర్, కరస్పాండెంట్ దత్తు మరియు స్కూల్ యాజమాన్యం మొదలగు వారు పాల్గొన్నారు.


# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాటు చేయాలి



జగిత్యాల(ప్రశ్నా న్యూస్) ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు తీసుకోవలసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి వెళ్లే విధంగా బస్సులు ఎక్కువగా సకాలంలో పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకునే విధంగా చేయించారని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. జిరాక్స్ సెంటర్లో పరీక్ష పేపర్ డౌన్లోడ్ చేసే ప్రింట్ చేయాల్సి ఉంటుందని, విద్యార్థులు పరీక్ష రాసి సెంటర్ వద్ద నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని విద్యుత్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షరాస్య కేంద్రం వద్ద మెడికల్ క్యాంప్, ఒక ఆశా వర్కర్ ను అవసరమైన మందులతో అందుబాటులో ఉండే విధంగా పరీక్షకు ఒక గంట ముందు పరీక్ష పూర్తయిన తర్వాత ఒక అరగంట తర్వాత వెళ్ళిపోయే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు, కోరుట్ల, మెట్ పెల్లి, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏ ఓ, వివిధ జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై సిఫార్సుల కమిటీ ఏర్పాటు

## కమిటీలో సభ్యుడిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల(ప్రశ్నా న్యూస్)నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం పై సిఫారసులు చేసేందుకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు పరిశ్రమ ల శాఖా మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ లో సభ్యుడిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డినీ నియమిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభం పై ఈ నెల 25 న జగిత్యాల జిల్లా కేంద్రంలో పరిశ్రమల శాఖ మంత్రి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం షుగర్ ఏర్పాటుతో పునః ప్రారంభిస్తే చక్కర సాగు రైతులకు రవాణా భారం తగ్గి, గిట్టుబాటు అవుతుందని, ఫ్యాక్టరీ ప్రారంభ చర్యలు చేపట్టాలని కోరారు.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నియమించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మేడారం పూజారులతో సమావేశం

మేడారం (ప్రశ్న న్యూస్)ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ టి డి ఎ పి ఓ అంకిత్, జాతర ఏర్పాట్లు నిర్వహించడంపై మేడారం అతిథి గృహంలో పూజారలతో సమావేశం నిర్వహించారు. మేడారం జాతర ప్రధాన పూజారి ఇతర పూజారులందరికీ స్వాగతం పలికారు.జాతర ఏర్పాట్లను వివరించారు. పూజారుల వైపు నుండి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రధాన పూజారి ఇతర ఆలయ పూజారులు నివేదిస్తూ ఎండోమెంట్ క్యాడర్ను సహాయ కమీషనర్ నుండి డిప్యూటీ కమీషనర్గా అప్గ్రేడ్ చేయడం కొండాయి నుండి గోవిందరాజులు. పొనుగొండ్ల నుండి లక్ష్మీపురం మీదుగా పెగిడిద్దరాజులను తీసుకురావడానికి రోప్ పార్టీతో డిఎస్పీ స్థాయి అధికారితో పోలీసు భద్రతను ఏర్పాటు చేయలని కోరారు. చిలుకలగుట్ట నుంచి సమ్మక్క, కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారిని తీసుకొచ్చే సమయంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని కోరారు.సమ్మక్క సారలమ్మ గోవిందరాజులు పడిగిద్దరాజుల పూజారులకు ఎండోమెంట్స్ వైపు నుండి శాశ్వత గదులు కేటాయించాలని. ఆలయానికి కేటాయించిన స్థలంలో శాశ్వత అభివృద్ధి పనులు వసతి సౌకర్యాలు కల్పించాలని. అన్ని సమస్యలను గుర్తించడం జరిగిందని దాని పనితీరు కోసం సంబంధిత వారితో పరిష్కరిస్తామని జాతరను విజయవంతంగా నిర్వహించడానికి పూజారులందరూ సమన్వయం చేసుకుంటూ సహకరించగలరని అభ్యర్థించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. వసంతరావు.స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం. రాజ్కుమార్. మెయిన్ పూజారి ఎస్. జగ్గారావు ఇతర పూజారులు వెంకటేశ్వర్లు గోవర్ధన్ ప్రభాకర్ నర్సింగరావు బోజారావు రమేష్ రాజేశ్వర్ పూర్ణ చందర్ జనార్దన్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ.



ములుగు(ప్రశ్నన్యూస్)కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యు ) డి . వేణుగోపాల్ తో కలిసి అదనపు కలెక్టర్ పి.శ్రీజ , ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం (16) దరఖాస్తులు రాగా, (06) రెవెన్యూ (10) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను ఆ శాఖ అధికారులకు సిఫారసు చేశారు.అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి ఐ ఓ అప్పలనాయుడు.డి ఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్.బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్. ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి. డీఎస్ఓ అధికారి సర్దార్ సింగ్. సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి . డి యం రాములు మత్స్యశాఖ అధికారి శ్రీపతి జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఆర్ విధానంపై అవగాహన ఉండాలి :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సిపిఆర్ విధానంతో ప్రాణాన్ని కాపాడవచ్చు.



మేడారం(ప్రశ్న న్యూస్) ఆదివాసి భవన్ లో సిపిఆర్ విధానం పై జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ జిల్లా వైద్య అధికారి అప్పయ్య . అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిపిఆర్ విధానం పై ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని తెలిపారు. ఈ విధానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని తద్వారా ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వారవుతారని , కాబట్టి ప్రతి ఒక్కరికి సిపిఆర్ విధానం తెలిసి ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా వైద్య అధికారి అలెం అప్పయ్య మాట్లాడుతూ మనుషులు హఠాత్ గా స్పృహ తప్పి సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంలో సిపిఆర్ విధానం ద్వారా మనుషుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సిపిఆర్ విధానం ద్వారా మనుషుల ప్రాణాలను కాపాడిన సందర్భాలు ఉన్నాయని కాబట్టి ప్రతి ఒక్కరికి సిపిఆర్ విధానం తెలిసి ఉండాలని అన్నారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.వారికి జిల్లా వైద్య అధికారి ఆధ్వర్యం లో సిపిఆర్ విధానం ఏ విధంగా చేయాలి అనే విషయాలు ప్రత్యక్షంగా వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ అధికారి నాగ పద్మజ, బి డబ్ల్యుఓ ప్రేమలత ఎస్సీ డెవలప్మెంట్ అధికారి తుల రవి జిల్లా ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు పాల్గొన్నారు.

# చిత్రకళాకారుడికి సన్మానం : జ్వాలా చారిటబుల్ ట్రస్ట్



మంగపేట(ప్రశ్న న్యూస్) జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్రకళా ప్రతిభావంతుడికి సన్మానం. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ.చిత్రకళలో గత 15 సంవత్సరాలుగా ఎన్నో అరుదైన గొప్ప చిత్రాలు గీసి జన హృదయాన్ని ఆకట్టుకున్న విన్ను ఆర్ట్స్ వినోద్ ఎంతో గొప్ప ప్రతిభ కలిగిన దుగునేపల్లి కి చెందిన అజ్మీర వినోద్ కు సన్మానం చేయడం జరిగింది అతని ప్రతిభను కూడ మేము సన్మానించినట్టుగా భావిస్తున్నాం సమాజంలో ప్రతిభావంతులు ఉన్న వారి ప్రతిభ సమాజంలో కనిపించకుండా ఉండడానికి కారణం వాళ్ళ ఆర్థిక పరిస్థితులు పేద కుటుంబాల్లో పుట్టడం వల్ల ఎంత ప్రతిభ ఉన్నా సమాజానికి కనిపించకుండా పోతుంది. అటువంటి ప్రతిభావంతుల్ని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజం ముందుకు తేవాలనేదే మా ఉద్దేశం. ప్రతిభావంతులకు సమాజంలో దక్కవలసిన గౌరవం వారు పొందాల్సిన విలువ వారికి దక్కడం లేదు వారికి తగిన విలువనిచ్చి గౌరవించాలన్నదే జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఉద్దేశం. మా ద్వారా ప్రతిభ ఉన్న వ్యక్తుల్ని గొప్ప స్థాయికి చేర్చడానికి మేము వారికి ఎల్లప్పుడూ తోడ్పడుతాము అని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవసలహదారులు కొలగట్ల నరేష్ రెడ్డి సయ్యద్ బాబా వైస్ ఛైర్మన్ పుల్లంశెట్టి అజయ్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ కార్యదర్శి ఆత్మకురి సతీశ్ ప్రచారకార్యదర్శి గుగ్గురి మహేష్, ఎం డి ఇంత్యాజ్ కోశాధికారి కొండపర్తి నగేష్,మీడియా ఇంచార్జ్ కర్రి రామ్మోహన్, సభ్యులు సతీశ్ ఉజ్వల్ పాల్గొన్నారు.

# శరవేగంగా మేడారం సిద్ధం : కలెక్టర్ ఇలా త్రిపాఠి. ఎస్ పి శబరిస్

- ప్రత్యామ్నాయ దారులపై ప్రత్యేక ఫోకస్.
- దొడ్ల వద్ద రహదారి పటిష్టత పరిశీలన.
- గోవిందరాజుల ఊరేగింపు మార్గం పనులు ముగింపు దిశగా ఆదేశాలు జారీ.





మేడారం(ప్రశ్న న్యూస్ ) సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్నందున జాతర పనులను శరవేగంగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్ పి చర్యలను చేపడుతున్నారు ఇందులో భాగంగా దొడ్ల వద్ద ప్రత్యామ్నాయ రహదారి పనులను దాని యొక్క దృఢత్వాన్ని పరిశీలించారు.చత్తిస్ ఘడ్ భద్రాచలం నుండి మేడారం వచ్చు ప్రజలు చిన్నబోయినపల్లి దొడ్ల కొండయి మీదుగా మేడారం వస్తారని గత జులై లో సంబవించిన ఆకస్మిక భారీ వరదల వలన కొండయి వంతెన కొట్టుకుపోగా జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ రహదారిని నిర్మించి భారీ వాహనాలు వెళ్లినా తట్టుకునేలా నిర్మించడం జరిగిందని, ఈ మార్గంలో కేవలం ప్రైవేట్ వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని ప్రభుత్వ వాహనాలైన ఆర్టీసీ బస్సులు తాడ్వాయి గుండా మేడారంకు చేరుకుంటాయని తెలియచేసారు.అనంతరం కొండయి గ్రామంలోని గోవిందరాజుల ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్ పి గోవిందరాజుల ఊరేగింపు మార్గాన్ని పరిశీలించి అవసరమగు ప్రాంతాలలో నిర్మాణాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐ టీ డి ఏ పి ఓ అంకిత్ ఐ ఏ ఎస్ ఏటూరునాగారం ఏ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐ పి ఎస్ ఆర్ అండ్ బి డి ఈ రఘువీర్ ఏటూరునాగారం సి ఐ రాజు ఎస్ ఐ కృష్ణ ప్రసాద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
జగన్నాధపురం క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న టిఎస్ఎండిసి సిబ్బంది.

# ఏటూరు నాగారం వై జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది.

## టిఎస్ఎండిసి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు.



ఏటూరు నాగారం(ప్రశ్న న్యూస్)ఓవర్ లోడ్ ఇసుక లారీలకు చెక్ పెట్టే దిశగా టిఎస్ఎండిసి అధికారులు ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరుస తనిఖీలు నిర్వహిస్తున్న టిఎస్ఎండిసి సిబ్బంది సోమవారం రోజున రెండు బృందాలుగా విడిపోయి వాజేడు మండలం జగన్నాధపురం క్రాస్ వద్ద ఒక బృందం, ఏటూరు నాగారం వై జంక్షన్ వద్ద ఒక బృందం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కాగా అధిక లోడుతో ఇసుక లారీలు పట్టుబడినట్లయితే వాటి పైన కేసు నమోదు చేయడం జరుగుతుందని టీఎస్ఎండిసి అధికారులు తెలిపారు.

# డబల్ బెడ్ రూమ్ అక్రమాలపై విచారణ జరిపించాలి

- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్
- బీఆర్ఎస్ కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు
- సామాన్య ప్రజలకు అందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,
- బీసీ బందు అన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకేనా



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి నిజమైన పేద వర్గాలకు అందించాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ లో 10వేల డబల్ బెడ్ రూమ్ నిర్మిస్తానని హామీ ఇచ్చి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసి నిర్మించిన అర్హులైన వారికి ఇవ్వకుండా గత బీఆర్ఎస్ నాయకులు తమ సొంత పార్టీ కార్యకర్తలకు దళారులకు కేటాయించారు. ఈ మధ్యకాలంలో ఆజాది చంద్రశేఖర్ నగర్ అడ్డగుట్టలో కబ్జా గురైన 4 బెడ్ రూమ్లను ఎమ్మార్వో సీజ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సంవత్సరకాలంలో నిర్మాణం చేపట్టి ఉమ్మడి గృహప్రవేశం చేపిస్తానని హామీ ఇచ్చి 8 ఏళ్లుగా నిర్మాణం పూర్తి చేయకుండా సాయి నగర్ ప్రజలు సొంతింటి కల కోసం కన్నులు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు.కిరాయిన్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక ఇప్పటికే చాలామంది ఆత్మహత్య చేసుకున్నారు. త్వరగా నిర్మించి తమకు కేటాయించాలని ఎన్నిసార్లు విన్నవించిన స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా చిలకలగూడలోని దోపిగట్లో నిర్మాణం పూర్తి చేసి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ లబ్ధిదారులకు కేటాయించకపోవడం వల్ల ఆ డబల్ బెడ్రూంలో మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కావున వీటన్నిటి పైన విచారణ జరిపి నిజమైన పేద వర్గాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# లక్ష కొట్టు ఎక్స్ ట్రా ఫ్లోర్ కట్టు

**- చందానగర్ సర్కిల్ 21లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు**

**- ఫిర్యాదులొచ్చినా పట్టించుకోని ఉన్నతాధికారులు - భవన నిర్మాణాల వద్ద చైన్ మెన్ల చేతివాటం**


ప్రజాప్రశ్న

అక్రమ నిర్మాణాలకు
కేరాఫ్ అడ్రస్ శేరిలింగంపల్లి





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అవినీతి అక్రమాలకు మున్సిపల్ శాఖ కేర్ ఆఫ్ అడ్రస్ గా మారింది. అక్రమ సొమ్ము సంపాదించడానికి జిహెచ్ఎంసి నియమ నిబంధనలను అధికారులు తుంగలో తొక్కేస్తున్నారు. చందానగర్ సర్కిల్ 21,జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతోంది. ముఖ్యంగా చందానగర్ సర్కిల్ పరిధిలోని హఫీజ్ పేట్, మియాపూర్,చందానగర్, మాదాపూర్ డివిజన్ లలో చైన్ మెన్ల వసూళ్లు మితిమీరి పోతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతుల కోసం వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీచేసి, అనుమతులు జారీ చేయాల్సిన ఏసీపీలు లక్షల్లో ముడుపులు సమర్పించనిదే అనుమతులివ్వటంలేదని కొందరు దరఖాస్తుదారులు వాపోతున్నారు.రెండూ, మూడు అంతస్తుల నిర్మాణానికి అనుమతి తీసుకునే దరఖాస్తుదారులను లక్ష అదనంగా చెల్లించి మరో అంతస్తు కట్టుకోమని సలహాలిస్తూ,

అక్రమ నిర్మాణాలు వెలిసేందుకు కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు కారకులవుతున్నారన్న ఆరోపణ లున్నాయి.

### పురాతన భవనాలైన సరే ఒకే మేం చూసుకుంటాం..

పురాతన భవనాలు కూల్చివేస్తారని పేరున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం ఇటీవల చాలా పురాతన భవనాలకు అనుమతులు ఇవ్వడం శోచనీయం.ఈ అవినీతి వ్యవహారంలో కింది స్థాయి సిబ్బంది చైన్ మెన్లు రాజ్యమేలుతూ అదనపు అంతస్తుకు లక్ష , పురాతనమైతే దానిరేటే సెపరేటు అన్నరీతిలో పెద్ద మొత్తంలో దండుకుంటున్నారు.వినని వారిని నోటీసుల పేరు చెప్పి దారికి తెచ్చుకుంటున్నారు. ఈ రకంగా వారి దందా మూడు పువ్వులు ఆరుకాయలు అన్న రీతిలో అవినీతి దందా జోరుగా సాగుతున్నట్లు ఆరోపిస్తున్నారు.అక్రమ దారులకు చైన్ మెన్లు పూర్తి భరోసా ఇస్తుండటంతో పురాతన భవనాలపై వాటిపై అదనపు అంతస్తులు, షెడ్లు నిర్మిస్తూ రెచ్చి పోతున్నారు. అడ్డుకోవాల్సిన పై స్థాయి సిబ్బంది కింది స్థాయి సిబ్బంది ఇస్తున్న మామూళ్ల మత్తుకు అలవాటుపడి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు.తరచూ అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగిన ప్రతీసారి అమాయకులు బలవుతున్నారని,అలాంటి వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకోవాలని హడావుడి చేస్తున్న కొందరు అధికారులు భారీ ఎత్తున అవినీతికి పాల్పడి ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేని బిల్డింగ్ లకు, ఇస్తున్న పర్మిషన్లపై మాత్రం నోరు మెదపడం లేదు.

### కానరాని అధికారుల చర్యలు...

అవినీతి లేని పరిపాలన, కార్యకలాపాలు కొనసాగాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎన్ ఫోర్స్మెంట్, విజిలెన్స్ విభాగం అధికారులు, సిబ్బంది అవినీతిని అరికట్టడంలో ఘోరంగా విఫలమైందన్న వాదనలున్నాయి. చందానగర్ సర్కిల్ 21లో జరుగుతున్న అవినీతికి సంబంధించి ఉన్నతాధికారులకు ఇప్పటికే పదుల సంఖ్యలో ఫిర్యా దులొచ్చినా, ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

# రాజనీతి స్ట్రాటజీస్ లోక్‌సభ సర్వేకు వేళాయేనా

**- 17 పార్లమెంట్ సర్వే ఫలితాల కోసం ప్రజల ఉత్కంఠ**

**- ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేతో ఖచ్చితమైన ఫలితాలు**

**- తాజాగా సార్వత్రిక ఎన్నికల్లోనూ పక్కా అంచనా**

**- శాస్త్రీయమైన విధానాలతో అభ్యర్థుల భవితవ్యం వెల్లడి**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) తెలంగాణలో ప్రముఖ ఎలక్షన్ సర్వే సంస్థ , పొలిటికల్ మేనేజ్ మెంట్ ఆర్గనైజేషన్ రాజనీతి స్ట్రాటజీస్ రాష్ట్ర సర్వే కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు త్వరలోనే సార్వత్రిక సమరానికి నోటిఫికేషన్ రానున్న సందర్భంగా పొలిటికల్ సర్వే సంస్థలు సైతం అలెర్ట్ అవుతున్నాయి.

### సర్వేకు సమాయత్తం..

మరోసారి సర్వేల ద్వారా పోటీ చేయనున్న అభ్యర్థుల భవితవ్యాన్ని అంచనా వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే ఓటర్లు సైతం ఎగ్జిట్ పోల్స్ , ఇంటింటి సర్వే రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.

### పార్లమెంట్ సమరంలో జాతీయ పార్టీలు..

తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్'గా మారనుంది. రెండు జాతీయ పార్టీలు తుది రేసులో నిలవనున్నాయి. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, బీజేపీ జాతీయ పార్టీలుగా పోరు సాగింది.

### పార్టీ క్యాడర్ సత్తా ఎంత..

ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో ఏ పార్టీ బలంగా ఉంది , ద్వితీయ తృతీయ శ్రేణి నాయకత్వంతో పాటు ఆయా పార్టీల శ్రేణులు ప్రజల అభిమానాన్ని చురగొన్నారా లేదా అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీంతో అనుభవం కలిగిన , ప్రజల నమ్మకం పొందిన రాజకీయ సర్వేల సంస్థల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

### రజనీకాంత్ ఖచ్చితమైన ఫలితాలు..

ఇక తాజా అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర సంస్థ ఖచ్చితమైన ఫలితాలను వెల్లడించింది. ఈ సందర్భంగా రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ సీఈఓ , ఫౌండర్ చైర్మన్ ఎర్రబెల్లి రజనీకాంత్ పలు ఆసక్తికరమైన విషయాలను ఇటీవలే పంచుకున్నారు.

### రాజనీతి ఎగ్జిట్ పోల్ ఎగ్జాక్ట్ పోల్...

రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) సంస్థ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేయడంలో, సర్వేలు చేపట్టడంలో అత్యంత అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, విశ్వసనీయత కలిగిన సంస్థగా పేరు గడించిందని సీఈఓ రజనీకాంత్ తెలిపారు.

### బై పోల్స్ కోసం ప్రత్యక్ష కార్యచరణ..

2018 తెలంగాణ ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు, 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమ సంస్థ పక్కా సర్వే చేసిందని, ఆ అంచనాలే నిజమయ్యాయి అన్నారు. ఆపై తెలంగాణలోని బై పోల్స్ సందర్భంగా దుబ్బాక, హుజూర్ నగర్, హుజూరాబాద్, మునుగోడు ఉపఎన్నికల్లోనూ తమ సంస్థ రాష్ట్ర, ప్రత్యక్షంగా పనిచేసిందన్నారు.

### లక్షల్లో సేకరించిన శాంపిల్స్...

ఎన్నికల సర్వేలు, అభ్యర్థుల భవితవ్యం కోసం అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని, ఫలితాలపై అంచనాలు రూపొందించి అభ్యర్థుల విజయావకాశాలను స్పష్టంగా చెప్పామన్నారు ఎర్రబెల్లి రజనీకాంత్. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక సర్వేలు నిర్వహించి లక్షల్లో శాంపిల్స్ సేకరించామన్నారు. ఫలితంగా అభ్యర్థుల విజయావకాశాలను ఎప్పటికప్పుడు అంచనా వేయగలిగామన్నారు.

### పొల్లు పోని రాష్ట్ర ఎగ్జిట్ ఫలితాలు..

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 56 స్థానాలకు 5 సీట్లు ప్లస్ లేదా మైనస్, బీఆర్ఎస్ పార్టీకి 45 స్థానాలకు 5 సీట్లు అటు ఇటుగా, భాజపాకి 10 స్థానాలకు 2 సీట్లు ఎక్కువ, తక్కువగా, ఎంఐఎం పార్టీకి 7 స్థానాలకు 7 స్థానాలని, ఇతరులకు 1 సీటు వస్తుందని చెప్పామన్నారు. దీంతో డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడి కాగానే కాంగ్రెస్ పార్టీకి 61 స్థానాలకుపైగా, బీఆర్ఎస్'కు 39 స్థానాలు, బీజేపీకి 8 స్థానాలు, ఎంఐఎంకు 7 స్థానాలు వచ్చాయని గుర్తు చేశారు. సీపీఐకు ఒక స్థానంలో గెలుపొందిందన్నారు.

### అత్యంత శాస్త్రియతే కొలమానం..

ఎన్నికల ప్రజా తీర్పులో రాష్ట్ర రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ ప్రజా నాడిని ఒడిసి పట్టగలిగిందని, అత్యంత శాస్త్రియతతో చేపట్టిన సర్వేలు, ఎగ్జిట్ పోల్స్, జనం నాడి అంకెలతో సహా అక్షరాల నిజమయ్యాయన్నారు. మరోవైపు ఎన్నికల నిర్వహణలో, సర్వేలు చేసి వాటిని విశ్లేషించి క్రోడీకరించడంలో తమ సంస్థ అనుభవం అత్యంత విశ్వసనీయమైందని మరోసారి నిరూపితమైందని ఎర్రబెల్లి రజనీకాంత్ అన్నారు.

### ఫ్యూచర్ ఎన్నికల్లో జోరు కొనసాగిస్తాం..

భవిష్యత్తులోనూ జరిగే అన్ని ప్రధాన ఎన్నికల్లోనూ తమ సంస్థ పార్టీలకతీతంగా ప్రజల ఆకాంక్షలను, విశ్వాసాలను ప్రతిబింబించేలా ఫలితాలను అందిస్తుందని మరోసారి తెలియజేస్తున్నామన్నారు.

### ఓటు హక్కు వినియోగం కోసం కృషి..

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నాం.

## యాదాద్రి ఈవో రామకృష్ణ రావుని కలిసిన ఆటోయూనియన్ అధ్యక్షులుగుండు నరసింహా గౌడ్



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో రామకృష్ణ రావు ని కలిసి ఆటో డ్రైవర్స్ గతంలో యాదాద్రి కొండపైకి ఆటోలు నడుపుకొని జీవించే పేదలము యాదాద్రి దేవస్థానం పునర్మానం తర్వాత గత ప్రభుత్వం మార్చి 2022న మమ్మల్ని కొండపైకి అనుమతించకుండా ఆకాంక్షలు విధించడంతో మేము ఉపాధి కోల్పోయాం దీనివల్ల నష్టపోతున్నామని నాటి నుంచి నేటి వరకు శాంతియుతంగా నిరసన దీక్షలు చేపడుతున్నాం.ఈ కార్యక్రమంలో నూతన ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య మాట ఇవ్వడంతో సమస్యను అర్థం చేసుకొని యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిస్తామని హామీ ఇవ్వడంతో గతకొంతకాలంగా దీనిపై చర్చ జరుగుతుండడం తెలిసిన విషయమే కావున దయచేసి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తూ మా297మంది పేద ఆటో కార్మికుల ఉపాధి కల్పించడంలో భాగంగా దయచేసి గతంలో ఉన్నట్టుగానే యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలని కోరుకుంటున్నాం అన్నారు. స్థానికులంగా స్పందించిన ఈవో రామకృష్ణారావు అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్ దేవేందర్ మొగులయ్య మన్సూర్ పాష బాల్రాజ్ సత్తయ్య సంతోష్ పాల్గొన్నారు.

## వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన అల్లాడి నిరంజన్ గౌడ్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతపూర్ డివిజన్ లోని వెంకట సాయి నగర్ కాలనీలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అల్లాడి నిరంజన్ గౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా అల్లాడి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కాలనీ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని, కాలనీ అభివృద్ధికై పాటుపడతానని, కాలనీలో రోడ్లు, డ్రైనేజీ , మరియు నల్ల కలెక్షన్లు ప్రతి ఇంటికి ఇప్పిచ్చేలా కృషి చేస్తానని కాలనీ అభివృద్ధికై పాటుపడతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు





**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో యాదగిరిగుట్ట మండలం లో గల సర్పంచ్ లకు ఫిబ్రవరి 1 తో సర్పంచ్ ల 5 సంవత్సరాల పదవి కాలం ముగియనున్న నేపద్యంలో ఆయా గ్రామాల సర్పంచ్ లకు యాదగిరిగుట్ట మండల పరిషత్ తరుపున ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లకు జ్ఞాపకాలను అందించి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల%శీ% లో గల ఆయా గ్రామ సర్పంచ్ లతో పాటుగా ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, ఎం ఆర్ ఓ, వెంకటే శర్లు, జడ్పీటీసీ తోటకూర అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి హుండీ ఆదాయం

**- రూ:- 2,32,22,689**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం 25 రోజుల హుండీ ఆదాయాన్ని కొండక్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండప భవనంలో లెక్కించారు ఆలయ అధికారులు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 25 రోజుల హుండీ ఆదాయం రూ:- 2,32,22,689 -00 రెండు కోట్ల ముప్పై రెండు లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల ఎనబై తొమ్మిది రూపాయలు మాత్రమే)మిశ్రమ బంగారము :- బి000-230-000బి ( రెండు వందల ముప్పై గ్రాములు మాత్రమే) మిశ్రమవెండి:- బి04-420-000బి (నాలుగు కిలోల నాలుగు వందల ఇరవై గ్రాములు మాత్రమే)

### విదేశీ రూపాయలు:

అమెరికా - 593 డాలర్లు
యూఏఈ - 65 దిరామ్స్
ఆస్ట్రేలియా -65 డాలర్స్
కెనడా -220
సింగపూర్ - 10
ఇంగ్లాండ్ - 10
సౌదీ అరేబియా -122
యూరోప్ -15
ఒమన్ - 400
మలేసియా - 2
కత్తర్. 23
థాయిలాండ్ - 100
న్యూజిల్యాండ్ 5
బెహరన్ 1/2
డెన్మార్క్ 1000
వియత్నాం 10,000

ఆలయ ఈవో రామకృష్ణారావు వెల్లడించారు.
వివిధ రకాల కరెన్సీ వచ్చినవి ఈ ప్రక్రియలోఆలయ అధికారులు ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు

# ప్రభుత్వం మారిన అధికారుల అవినీతి మారదు

**- మున్సిపల్ శాఖలో అవినీతికి అంతం లేదా.? - కళ్ళముందు అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్న చూసి చూడనట్లు ఉంటున్న ఏసీపీ క్రిష్టఫర్**

**- కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనపడవా.? - జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టికి వెళ్లిన చర్యలు శూన్యం**

**- మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలను ప్రోత్సహించి అధికారులకు లంచాలతో, తమ పనిని కానించుకోవచ్చని గ్రేటర్ హైదరాబాదులో ఎన్నో అక్రమ నిర్మాణాలు జరిగిన మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన గతంలో మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్ కు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా అధికారులకు వత్తాసు పలికారు. గత ప్రభుత్వం పై ఇలాంటి విమర్శలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రిగా సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండగా అదే పనిగా గ్రేటర్ హైదరాబాదులో ప్రతి కాలనీలలో అక్రమ నిర్మాణాలు జరుగుతునే ఉన్న మున్సిపల్ అధికారులకు ఈ విషయం తెలిసిన అనుమతి లేకుండా నిర్మాణాలు జరుగుతున్న ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండి కొడుతున్న ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బంది ఇద్దరు కలిసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రభుత్వ పెద్దలు వీరిపై చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులకు, జోనల్ కమిషనర్లకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఉంటున్నారంటే కాసులు కనబడితే వీరికి అక్రమ నిర్మాణాలు కనపడవా.? ఉన్నవాడు కట్టుకుంటే అక్రమ నిర్మాణానికి అనుమతులు లేకున్నా అధికారులు వత్తాసు పలుకుతున్నారని, 75 నుంచి 100 గజాల్లోపు ఇల్లు కట్టుకుంటే ఉన్నతాధికారులు వచ్చి హడావుడి చేస్తున్నారని మధ్యతరగతి ప్రజలను మున్సిపల్ అధికారులు ఇబ్బందుల గురి చేస్తున్నారు. రాజకీయ నాయకుల పలుకుబడి డబ్బులున్న వారు ఇల్లు కట్టుకుంటే టౌన్ ప్లానింగ్ అధికారులకు నజరాణాలు పంపిస్తున్నారని, అక్రమ నిర్మాణాలు కనబడుతున్న ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు.సాక్షాత్తు హైదరాబాదు నడిబొడ్డున బేగంపేట సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి సాక్షాత్ ప్రభుత్వ స్థలాలలో ఇలాంటి అనుమతులు లేకుండా ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణాలు యదేచ్చగా జరుగుతున్న పట్టించుకునే అధికార లేదు ఎందుకంటే అధికారులకు లంచాలు ముఖ్యం అన్నట్లుగా మారింది పరిస్థితి. సికింద్రాబాద్ లోని వైఎంసిఏ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏసిపి క్రిస్టఫర్ కనుసైకిల్లో అక్రమంగా రెండంతస్తుల నిర్మాణం బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణానికి వత్తాసు పలుకుతున్నారని ఇలాంటి అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బేగంపేట సర్కిల్ అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వ ఆదానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణాలను అధికారులు ప్రోత్సహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులు కిందిస్థాయి సిబ్బందితో చేతులు కలిపి అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని ఇలాంటి వారిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందా.? ఉన్నతాధికారులకు, జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని కిందిస్థాయి సిబ్బంది లంచాలకు మరిగి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఫిబ్రవరిలో బ్యాంకులకు 11 రోజులు సెలవులు

**హైదరాబాద్ :** గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్‌లోనే అన్ని రకాల లావాదేవీలు జరుగుతున్నా, పూర్తిగా డిజిటల్ పేమెంట్స్ అమల్లోకి వచ్చినా.. కొన్ని సందర్భాల్లో బ్యాంకు శాఖలకు వెళ్లాల్సి రావచ్చు. ఇప్పుడు టైం కూడా చాలా కీలకం కూడా. కనుక మనం బ్యాంకు శాఖకు వెళ్లాలనుకున్న వారు.. ఆ రోజు సెలవు ఉందా? లేదా..? అన్న సంగతి తెలుసుకుంటే తేలిగ్గా ఉంటుంది. మరో రెండు రోజుల్లో 2024లో రెండో నెల ఫిబ్రవరి ప్రారంభం కాబోతున్నది. రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలతో కలిపి ఫిబ్రవరిలో మొత్తం బ్యాంకుకు 11 రోజులు సెలవులు ఉన్నాయి.ఫిబ్రవరి 4 ? ఆదివారం,బ్రవరి 10- రెండో శనివారం,ఫిబ్రవరి 11 ? ఆదివారం,ఫిబ్రవరి 14 ? వసంత పంచమి, సరస్వతి పూజ,ఫిబ్రవరి 15 ? లుయి గాయి నీ (ఇంఫాల్‌లో బ్యాంకులకు సెలవు),ఫిబ్రవరి 18 ? ఆదివారం,ఫిబ్రవరి 19- ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి (బెలాపూర్, ముంబై, నాగ్‌పూర్‌ల్లో సెలవు),ఫిబ్రవరి 20- రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఐజ్వాల్, ఇటా నగర్ ల్లో బ్యాంకుల మూసివేత.ఫిబ్రవరి 24- నాలుగో శనివారం,ఫిబ్రవరి 25- ఆదివారం,ఫిబ్రవరి 26 ? న్యోకూమ్ (ఇటా నగర్‌లో బ్యాంకులకు సెలవు.

## కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

**- బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు**

కార్యకర్తల రుణం వెల కట్టలేని డిఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు పేర్కొన్నారు. బంజారా హిల్స్ లోని లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్ రమణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్లో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే తమ పార్టీ నాయకులు విజయం సాధించాలని అహర్నిశలు పాటు పడ్డారని అన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలలో సికింద్రాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరి సేవలు వృధా పోవని తగిన సమయంలో తగిన ప్రాధాన్యత తప్పకుండా లభిస్తుందని అన్నారు. అబద్ధపు ప్రచారంతో అధికారం చేతికించుకున్న కాంగ్రెస్ పార్టీకి మరి కొంతకాలం సమయం ఇద్దామని కార్యకర్తలకు సూచించారు. హామీలు నెరవేర్చకుండా దాటవేస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీని నిలదీయాల్సిందేనని అయితే కొద్ది సమయం సహనం పాటించాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికలకు కార్యకర్తలంతా మరో మారు అలుపెరుగని సైనికుల కృషి చేయాలని సూచించారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై కమిటీ ఏర్పాటు

**- కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**జగిత్యాల:** నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం పై సిఫారసులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ లో సభ్యుడిగా మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డినీ నియమిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై ఈ నెల 25 న జగిత్యాల జిల్లా కేంద్రంలో పరిశ్రమల శాఖ మంత్రి అధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని పునః ప్రారంభిస్తే చక్కర సాగు రైతులకు రవాణా భారం తగ్గి, గిట్టుబాటు అవుతుందని, ఫ్యాక్టరీ ప్రారంబించేలా చర్యలు చేపట్టాలని కోరారు.జీవన్ రెడ్డి సిపారసులను పరిగణలోనికి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కమిటీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నియమించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న చెరుకు రైతులకు కమిటీ ఏర్పాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రైతులు ,ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ కమిటీ

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ సిపారసుల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా 10 మందితో ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.కో చైర్మన్ గా వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి,సభ్యులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, బోధన్,మెదక్ ఎమ్మెల్యేలు పి, సుదర్శన్ రెడ్డి,రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ,పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ,వ్యవసాయ శాఖ సెక్రెటరీ,నిజాం షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్, కమిషనర్,మేనేజింగ్ డైరెక్టర్ లను నియమించింది.

## జగిత్యాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**జగిత్యాల** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. నూతన జిల్లాలు ఏర్పడ్డాక పలు జిల్లాలలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారని జగిత్యాలలో ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంతో మూల్యాంకన విధులు నిర్వహించే అధ్యాపకులు కరీంనగర్ కు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు, ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన వసతులు ఉన్నాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఇంటర్ బోర్డు కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధ్యాపకులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ .జైపాల్ రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ కే.శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు బి.శ్రీహరి, మహిళా కార్యదర్శి ఎం.శ్రీలత, అధ్యాపకులు పి.శ్రీధర్, ఎస్ .సునీత, వి.శిల్ప పాల్గొన్నారు.

## సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి


**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా - ప్రజావాణి ఫిర్యాదులు 46**



**జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమా నికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు,వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో భారతీయ విద్యార్థి దారుణంగా హత్య

**- ఆశ్రయం పొందిన వ్యక్తి అతడి తల, ముఖంపై సుత్తితో 50 సార్లు కొట్టి చంపినావైనం**



**న్యూఢిల్లీ :** భారతీయ విద్యార్థి అమెరికా కల ఆవిరైంది. ఆశ్రయం పొందిన వ్యక్తి అతడి తల, ముఖంపై సుత్తితో 50 సార్లు కొట్టి దారుణంగా హత్య చేశాడు. పోలీసులు వచ్చే వరకు భారతీయ విద్యార్థి మృతదేహం వద్దనే ఉన్నాడు. అమెరికాలోని జార్జియాలో ఈ సంఘటన జరిగింది. భారత్‌కు చెందిన 25 ఏళ్ల వివేక్ సైనీ అమెరికాలో మాస్టర్స్ కోర్సు చదువుతున్నాడు. లిథోనియాలోని ఒక స్టోర్‌లో క్లర్క్‌గా పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల ఇల్లు లేని జూలియన్ ఫాల్క్‌నర్ అనే వ్యక్తి ఆ స్టోర్‌లోకి వచ్చాడు. బయట చలిగా ఉండటంతో వివేక్‌తోపాటు ఆ స్టోర్ సిబ్బంది అతడికి ఆశ్రయం ఇచ్చారు. రెండు రోజులు అక్కడ ఉన్న ఫాల్క్‌నర్‌కు చిప్స్, కోక్, తాగునీటితోపాటు వెచ్చదనం కోసం జాకెట్ కూడా ఇచ్చారు. ఆ వ్యక్తి వివేక్‌ను పలుమార్లు సిగరెట్లు అడిగి తీసుకున్నాడు. కాగా, జూలియన్ ఫాల్క్‌నర్ ఆ స్టోర్ నుంచి వెళ్లకుండా అక్కడే మకాం వేశాడు. ఈ నేపథ్యంలో జనవరి 16న స్టోర్ నుంచి వెళ్లాలని లేకపోతే పోలీసులకు ఫోన్ చేస్తానని వివేక్ అన్నాడు. ఆ తర్వాత ఇంటికి వెళ్లేందుకు అతడు సిద్ధమయ్యాడు. ఇంతలో జూలియన్ ఫాల్క్‌నర్ చేతిలోని సుత్తితో వివేక్ వద్దకు వచ్చి దాడి చేశాడు. అతడి తల, ముఖంపై సుమారు 50 సార్లు సుత్తితో కొట్టాడు. రక్తం మడుగుల్లో పడిన వివేక్ అక్కడికక్కడే చనిపోయాడు.మరోవైపు ఇది చూసి ఆ స్టోర్‌లోని మిగతా సిబ్బంది భయాందోళన చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. వివేక్ మృతదేహం వద్ద చేతిలో సుత్తితో ఉన్న జూలియన్ ఫాల్క్‌నర్‌ను అరెస్ట్ చేశారు. ఆ స్టోర్‌లోని సీసీటీవీలో రికార్డైన వీడియో ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొడదాం ..

**- టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు**

**- టిడిపిలోకి కొనసాగుతున్న వలసల పర్వం**

**నందికొట్కూర్ :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని నంద్యాల తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు భూపన శ్రీకాంత్, భూపన ప్రవీణ్, తిమ్మారెడ్డి, కేజీఎన్ ఖాదర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాండ్ర శివానందరెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నాయకుల వలసల పర్వం మొదలైంది అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందన్నారు. జగన్ ప్రభుత్వానికి ఇక మిగిలింది 72 రోజులు మాత్రమేనని సార్వత్రిక ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఎన్నికలకు సిద్ధం అంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించేందుకు రాష్ట్ర ప్రజలకు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వేణుగోపాల్, రాజు, ,అఖిల్ ,రియాజ్ , రంగస్వామి, అశోక్, శ్రీను, ప్రకాష్ , షేక్షా, మహబూబ్ భాష అజయ్ ,ఖలీల్, సులేమాన్, రాఘవేంద్ర, ప్రేమ్ దాసు,మాబాష,ముక్తార్, ఫయాజ్,అరుణ్, నవీన్,ఫరూక్,అబ్దుల్లా,కలాం,మహబూబ్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జయసూర్య, జమీల్, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కొట్టును కలిసిన నటుడుఆర్ నారాయణమూర్తి

**- తన స్వగ్రామంలో ఆలయాలకు డిడిఎన్ఎస్ కోసం వినతి**



**తాడేపల్లిగూడెం** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ను ప్రముఖ సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి సోమవారం కలిశారు. తన స్వగ్రామంలోని రెండు ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీం అమలు చేయాలని కోరుతూ నటుడుఆర్ నారాయణమూర్తి మంత్రి కొట్టుకు వినతి పత్రాలు అందజేశారు. కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం మల్లంపేట గ్రామంలోని శ్రీ రామాలయం, వినాయకుడి ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీమ్ మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశీలించి మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొట్టు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి తమ్ముడు తో పాటు తాడేపల్లిగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, సీనియర్ జర్నలిస్ట్ కే.రామకృష్ణ పాల్గొన్నారు. తన స్వగ్రామంలోని ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీమ్ మంజూరుకు మంత్రి కొట్టు సానుకూలత వ్యక్తం చేయడం పట్ల నారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

## కోడూరుపాడులో 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎంపీ ఆదాల

**నెల్లూరు** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 1వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని కోడూరుపాడు గ్రామం కల్తీ కాలనీలో రూ.2.60 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కోడూరుపాడు గ్రామంలోని కల్తీ కాలనీలో తన హయాంలో స్థానిక నాయకులైన కోడూరు కమలాకర్ రెడ్డి, లేబురు పరమేశ్వర రెడ్డిల సహకారంతో 90 శాతం మేర అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సబ్ స్టేషన్ పూర్తి అయిన నేపథ్యంలో కోడూరుపాడు, నారాయణరెడ్డి పేట, నవలకుల గార్డెన్, పల్లెపాడు గ్రామాలకు విద్యుత్తు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం వచ్చే ఐదేళ్లలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని 1000 కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలోనే నెంబర్ వన్ మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో 1,2, డివిజన్ల కార్పొరేటర్లు జానా నాగరాజ్ గౌడ్, పి రామ్మోహన్ యాదవ్, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి లేబూరు పరమేశ్వరరెడ్డి, వాల్మేటి లక్ష్మీనారాయణ రెడ్డి, వాల్మేటి సుధాకర్ రెడ్డి, నాగ శ్రీనివాసులు రెడ్డి, ఓ మురళి రెడ్డి, మౌలాలి తదితరుల తోపాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, లంక రామ శివారెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, వేలూరు శ్రీధర్ రెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సిహెచ్ సూరిబాబు, స్వర్ణ జీవన్ ప్రసాద్, వై శ్రీనివాసులు రెడ్డి, కొండేటి నరసింహారావు, బెల్లంకొండ వెంకయ్య, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఐదేళ్లు అధికారాన్ని నిలబెట్టుకుంటుందా? లేదా?

**చేవెళ్ల (ప్రశ్న న్యూస్)** పదేళ్లపాటు కమిట్మెంట్‌తో పనిచేశామని అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాన్ని నడిపించామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోవంతు సీట్లను ఇచ్చి బలమైన ప్రతిపక్షంగా పనిచేయమని ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదేశించారని కేటీఆర్ ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు.మార్పు అనే పేరుతో అమాయకులైన యువతను కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లను సర్కారు గోసపెడుతున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా 24 గంటల కరెంటు రావడం లేదన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతీసి కొడతామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా ఇచ్చామంటూ అంతర్జాతీయ వేదికలపై అబద్ధం చెబుతున్నారని ధ్వజమెత్తారు.

రైతులను చెప్పుతో కొడతామంటున్న కాంగ్రెస్ పార్టీని ఓటుతో కొడదామన్నారు కేటీఆర్. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ చెప్పారని ఇప్పటికీ అది అమలుకాలేదన్నారు. రుణం తెచ్చుకున్న రైతులకు మొండిచేయి చూపించారని విమర్శించారు. డిసెంబర్ 9న రుణమాఫీ ఫైలుపై సంతకం చేస్తామని రేవంత్ చెప్పారని గుర్తు చేశారు. తాము ప్రభుత్వంలో ఉన్నామనే విషయాన్ని కాంగ్రెస్ మర్చిపోయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ప్రసంగం సామాన్య కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం కంటే హీనంగా ఉందన్నారు. కాంగ్రెస్ 420 హామీలిచ్చిందని ఆ హామీలను అమలు చేయకుంటే బట్టలిప్పి నిలబెడతామన్నారు కేటీఆర్. నోటికొచ్చిన హామీలిచ్చి ఇరుక్కుపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు అధికారాన్ని నిలబెట్టుకుంటుందా? లేదా? అన్నది వేచి చూద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు కేటీఆర్. పార్లమెంటు ఎన్నిల కోడ్ రాకముందే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి, తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. త్వరలోనే కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని కేటీఆర్ తెలిపారు.

# ‘సాక్షి’లో నాక్కూడా వాటా ఉంది

అన్నపై షర్మిల చేస్తున్న కామెంట్లు సర్వత్రా చర్చనీయాంశంగా మారుతున్నాయి. సోమవారం కడపలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ మరీ దిగజారి ప్రవర్తిస్తున్నారని సాక్షి పత్రికలో తన గురించి వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని మండిపడ్డారు. సాక్షిలో జగన్‌కు ఎంత వాటా ఉందో తనకు కూడా సమాన వాటా ఉందని షర్మిల పేర్కొన్నారు. ఇది వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడే నిర్ణయించారని తెలిపారు. అలాంటి సాక్షిలో తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు. మరీ ఇంత నీచంగా ప్రవర్తిస్తారా అంటూ ప్రశ్నించారు. మరోవైపు తాను వైఎస్ పేరు పెట్టుకోవద్దని తన భర్త ఇంటి పేరు మొరుసుమల్లి అని ప్రచారం చేస్తున్న విషయాన్ని కూడా షర్మిల ప్రస్తావించారు. తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనని తన పేరు వైఎస్ షర్మిలా రెడ్డి అని మరోసారి స్పష్టం చేశారు. విలువలు, విశ్వసనీయత గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడే వైఎస్సార్సీపీ ఇంతలా దిగజారాలా అని షర్మిలా దుయ్యబట్టారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే ఇక్కడికి వచ్చానన్న షర్మిల ప్రజల కోసం ప్రశ్నిస్తానని, కొట్లాడుతానని చెప్పుకొచ్చారు. ఏపీకి రావాల్సిన ఫలాల గురించి కొట్లాడతానని స్పెషల్ స్టేటస్ ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నాని తెలిపారు. పోలవరం ఎందుకు పూర్తికాలేదంటూ ప్రశ్నలు సంధించారు వైఎస్ షర్మిల.

# రేవంత్ సర్కార్ ‘ఆపరేషన్ పవర్’ షురూ

నియామకం పొందిన మొత్తం 11 మంది డైరెక్టర్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లను తొలగిస్తూ సోమవారం రోజున సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాదు వెంటనే కొత్త డైరెక్టర్ల నియామకాలకు చర్యలు కూడా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేశారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే విద్యుత్ సంస్థలపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. ఎన్నికల సమయంలో 24 గంటల ఉచిత కరెంట్ విషయంలో జరిగిన మాటల యుద్ధాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు నిజానిజాలు వెల్లడించాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే అసెంబ్లీ వేదికగా విద్యుత్ శాఖలో జరిగిన అక్రమాలపై 30 పేజీలతో శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఇందే అంశంపై రెండు రోజుల పాటు అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాడీవేడిగా చర్చ కూడా జరిగింది. అయితే విద్యుత్ సంస్థల్లో అవకతవకలు జరిగినట్టు తేలటంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన ప్రారంభించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖలో కీలక పాత్ర పోషించిన డైరెక్టర్లను తొలగిస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది.

# తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

విద్యార్థులు ఆందోళనకు దిగారు. వారికి మద్దతు పలికేందుకు ఏబీవీపీ నాయకులు యూనివర్శిటీకి వెళ్లారు. నిరసనకారులను అడ్డుకునే క్రమంలో ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు రెచ్చిపోయారు. పరిగెత్తుకుంటూ వెళ్తున్న ఏబీవీపీ మహిళా నేతను బైక్ మీద వెళ్తున్న కానిస్టేబుళ్లు జుట్టుపట్టుకొని లాగారు. దీంతో ఆమె కింద పడిపోయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఏబీవీపీ నాయకురాలి పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనపై జాతీయ మానవహక్కుల కమిషన్ స్పందించింది. ఘటనపై వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. హైకోర్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీకి చెందిన భూమిని కేటాయించడాన్ని ఏబీవీపీ వ్యతిరేకించింది. ఈ ఘటనపై సీరియస్ ఎన్‌హెచ్ఆర్సీ సుమోటోగా స్వీకరించింది. బాధితురాలి ఆరోగ్య పరిస్థితితోపాటు ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని సీఎస్, డీజీపీకి నోటీసులు జారీ చేసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరోవైపు వ్యవసాయ వర్సిటీలో విద్యార్థినిపై పోలీసుల దాడిపై రాష్ట్ర మహిళా కమిషన్ ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ సుమోటోగా స్వీకరించింది. బాధ్యులైన మహిళా పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థినిని జుట్టు పట్టుకుని మహిళా కానిస్టేబుళ్లు ఈడ్చుకెళ్లడం అమానుషమని మండిపడింది. ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించింది.

# ‘పరీక్షా పే చర్చ’లో ప్రధాని మోదీ

ఆలోచనల్లోకి వెళ్తారు. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.తల్లిదండ్రులు వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తమ సొంత విజిటింగ్ కార్డ్‌గా భావిస్తున్నారు. ఎవరినైనా కలిసినప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల గురించి గొప్పగా చెబుతారు. అది సరైన విధానం కాదు.ఉపాధ్యాయులు తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకూడదు. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే సాధనంగా మార్చుకోవాలి. విద్యార్థులపై తోటి స్నేహితుల వల్ల, తల్లిదండ్రుల వల్ల, స్వీయ ప్రేరేపితంగా ఒత్తిళ్లు ఉంటుంది. వీటిని అధిగమించాలి. పోటీ, సవాళ్లు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. కానీ అవి ఆరోగ్యకరంగా ఉండాలి.

ఏ విషయంలోనూ పక్క వాళ్లతో పోటీ పడొద్దు. మీతో మీరే పోటీపడండి. విద్యార్థులే దేశ భవిష్యత్తు రూపకర్తలు. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంది. అందువల్ల ఈ ‘పరీక్షా పే చర్చ కార్యక్రమం’ నాకూ పరీక్ష లాంటిది. ఇళ్లలో గ్యాడ్జెట్స్ వాడకాన్ని తగ్గించండి. కుటుంబ సభ్యులతో హాయిగా గడపండి. టెక్నాలజీ మీ మధ్య దూరం పెంచకూడదు.

గ్యాడ్జెట్స్‌ని రీఛార్జ్ చేస్తున్నాం. మరి మన శరీరానికీ ఇలాంటి రీఛార్జ్ అవసరమే కదా. మొబైల్స్‌ని పక్కన పెట్టి కంటినిండా నిద్రపోవాలి. ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర అవసరం. మీరు మీ కుటుంబ సభ్యులతో కూర్చుని భోజనం చేస్తున్నప్పుడు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అవసరం ఏముంటుంది.? మీరు మాట్లాడుకోడానికి అవి అవసరం లేదు. నేరుగా మాట్లాడుకోండి. విద్యార్థులు ఒత్తిడిని జయించి మనసును ఉల్లాసంగా ఉంచుకుంటూ పరీక్షలు రాసి విజయం సాధించాలి.

# గ్రేటర్‌పై ఆపరేషన్ హస్తం

స్పందించారు. వందల సార్లు కలుస్తానని చెప్పారు. తద్వారా తాను కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం అన్న సంకేతాలు ఇచ్చారు.

### తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే..

ఇక తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కూడా సీఎం రేవంత్‌ను కలిశారు. పక్షం క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లారు. దాదాపు గంటపాటు చర్చించారు. ఈ క్రమంలో ఆదివారం ప్రకాశ్‌గౌడ్ ముఖ్యమంత్రితో భేటీ కావడం చర్చనీయాంశమైంది. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా ఈ భేటీ వెనుక రాజకీయం ఉన్నది అన్నది సుస్పష్టం. త్వరలో గ్రేటర్ పరిధిలోని మరికొంతమంది ఎమ్మెల్యేలు కూడా రేవంత్‌రెడ్డికి కలుస్తారని తెలుస్తోంది.

### నాడు ఉనికే లేని పార్టీకి నేడు పట్టు..

బీఆర్ఎస్ పార్టీకి గతంలో గ్రేటర్ పరిధిలో ఏనికే కష్టంగా మారింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తే రెండు మూడు కార్పొరేటర్లు మాత్రమే గెలిచేవారు. ఈ పరిస్థితి 2001 నుంచి తెలంగాణ ఏర్పడి 2014లో అధికారంలోకి వచ్చే వరకూ కొనసాగింది. కానీ, 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గులాబీ నేతలు గ్రేటర్‌పై ఫోకస్ పెట్టి వివిధ పార్టీల నాయకులను చేర్చుకున్నారు. దీంతో ఆ తర్వాత జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మేయర్ పీఠం దక్కించుకుంది. 2020లోనూ కాస్త బలం తగ్గినా రెండోసారి గ్రేటర్ పీఠం కైవసం చేసుకుంది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం 25 ఎమ్మెల్యే సీట్లలో 14 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది. కాంగ్రెస్ కేవలం ఒక్కసీటు దక్కించుకుంది. దీంతో ఇక్కడ బీఆర్ఎస్‌న బలహీనపర్చడంపై రేవంత్ దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది.

# ఎన్నికల వరాలపై జగన్ కసరత్తు

అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారు. కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే భీమిలి సిద్ధం సభ ద్వారా ఎన్నికల సమరశంఖం పూరించారు. 2019 ఎన్నికల సమయంలో 99 శాతం జగన్ అమలు చేసారు. అటు ప్రతిపక్ష పార్టీలు పొత్తులతో సంక్షేమ హామీలతో ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. దీంతో జగన్ అలర్ట్ అయ్యారు. ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 31న మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసారు. ఎన్నికల వేళ రైతులు, మహిళలు, ఉద్యోగులకు కొత్త వరాలు ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, కేబినెట్ అజెండాలో చేర్చాల్సిన అంశాల పైన ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష చేస్తున్నారు.

### మంత్రివర్గంలో ఆమోదం

వచ్చే నెల 20 తరువాత ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో, ఫిబ్రవరి 6వ తేదీ నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనల తరువాత ఏపీ బడ్జెట్ కు తుది రూపు ఇవ్వనున్నారు. ఈ సారి మంత్రివర్గ సమావేశంలో డీఎస్సీ నిర్వహణ పైన ఈ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఉద్యోగులకు కొత్త పీఆర్సీ పైన ప్రభుత్వం ఇప్పటికే కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ నివేదిక ఇచ్చేందుకు మరింత సమయం అవసరం. ఈ లోగా ఉద్యోగులకు ఐఆర్ (మధ్యంతర భృతి) ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. దీని పైన ఉద్యోగ సంఘాలతోనూ ప్రభుత్వం చర్చలు చేపట్టనున్నట్లు సమాచారం.

### ఎన్నికల వరాలు

ఇక, రైతులకు రుణమాఫీ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు అధికర వైసీపీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అదే విధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పైన కర్ణాటక, తెలంగాణలో ఆదరణ కనిపిస్తోంది. ఏపీలో ఈ పథకం అమలు పైన ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ఇతర రాష్ట్రాలో అధ్యయనం చేసారు.

ఆర్థిక భారం, లాభ నష్టాల పైన ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీని పైన ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అదే విధంగా ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు దిశగా సీఎం జగన్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నికల ముందే హామీలను ప్రకటించటం అమలు చేయటం పైన సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

అన్నారు. మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫీజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.సోమవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తు, కమిషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి, సీఈఓ ఆరోగ్యశ్రీ విచలక్ష్మి, తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్, ఎల్బీ నగర్, సనత్ నగర్, అల్వాల్ లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అనుసంధానంగా ఉండేలా చూడాలని అన్నారు.

రాష్ట్రంలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల్లో ఇంకా ప్రారంభం కాని వాటి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరపాలని అధికారులకు సూచించారు.బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఎయిమ్స్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీంతో ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రులపై భారం తగ్గుతుందన్నారు. ఎయిమ్స్‌ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానని సీఎం అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం కేవలం హైదరాబాద్‌పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఏరియాల వారీగా ఎక్కడికక్కడ వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు.

సంబంధిత మెడికల్ కాలేజీల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలో సమస్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఉస్మానియా హెరిటేజ్ భవనానికి సంబంధించి కోర్టులో ఉన్నందున, కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుందామని సీఎం రేవంత్ అన్నారు. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యతను పెద్ద ఫార్మా కంపెనీలు తమ సిఎస్ఆర్ నిధులను ఉపయోగించి హౌస్ కీపింగ్ సేవలను మెరుగుపరచాలని అన్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఏదో ఒక ఆసుపత్రిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరు, నిధులకు సంబంధించి సీఎం అధికారులతో చర్చించారు.

ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు విధిగా విడుదల చేయాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతీ మూడు నెలలకోసారి విడుదల చేసేలా ఒప్పందం కుదుర్చుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా వున్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్పిటల్స్ కు పెండింగ్‌లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్య శ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని చెప్పారు. అలాగే జూనియర్ డాక్టర్స్, ఆశ వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండ అందించేలా చూడాలన్నారు. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి అరా తీశారు, మెరుగైన సేవలు అందించేలా చూడాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

# రాష్ట్రంలో ఆకుకూరలు లేకున్నా గంజాయి దొరుకుతుంది

బానిసల్ని చేసి యువత భవిష్యత్ ను నాశనం చేస్తున్నారు.’ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి గొంతు నొక్కుతున్నారుసీఎం జగన్ చెప్పేవన్నీ నీతులని.. చేసేవన్నీ సైకో పనులని చంద్రబాబు దుయ్యబట్టారు. దళితులెవరైనా ప్రశ్నిస్తే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లలో 6 వేల దాడులు చేశారని.. 188 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. ‘మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చోణ్ని చేసి చంపారు. కోడికత్తి శ్రీని ఐదేళ్ల నుంచి జైలులో ఉన్నారు. సామాజిక న్యాయమంటే ఇదేనా.?’ అని ప్రశ్నించారు. పన్నుల బాదుడుతో జగన్ పేదల రక్తం తాగుతున్నారని ప్రభుత్వంలో 9 సార్లు ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీని భూ స్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### చంద్రబాబుకు తప్పిన ప్రమాదం

అటు, రాజమండ్రి కాతేరు ‘రా.. కదలిరా’ సభలో చంద్రబాబుకు ప్రమాదం తప్పింది. ఆయన వేదికపై నుంచి కింద పడబోగా వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పట్టుకున్నారు. రాజానగరం టికెట్ ను జనసేనకు కేటాయించడంపై బొడ్డు వెంకటరమణ వర్గీయులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. స్టేజ్ పై నుంచి చంద్రబాబు దిగుతుండగా కార్యకర్తలు దూకుడుగా దిగడంతో ఆయన తూలి కింద పడబోయారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పట్టుకున్నారు. కార్యకర్తల తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంయమనం పాటించాలని సూచించారు. రాజానగరం అసెంబ్లీ స్థానంలో టీడీపీయే పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రకటన చేయాలని పట్టుబట్టారు. అయితే, ఈ విషయమై కార్యకర్తలకు చంద్రబాబు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. వీరికి పార్టీ సీనియర్లు కూడా సర్ధిచెప్పేందుకు యత్నించారు. వెంకటరమణ వర్గీయులు స్టేజీపై ఒక్కసారిగా తోసుకువచ్చారు. ఈ క్రమంలోనే టీడీపీ కార్యకర్తలు ఒక్కసారిగా దూకుడుగా దిగడంతో చంద్రబాబు పట్టు తప్పి కింద పడబోయారు.

# అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

కేటీఆర్‌కు అధికారం పోయినా ఇంకా అహంకారం తగ్గలేదని లోక్‌సభ ఎన్నికల్లో నెత్తికెక్కిన కళ్లను కిందకు దింపుతామని హెచ్చరించారు. ఇప్పటికీ అధికారంలోనే ఉన్నామన్న భ్రమలు కేసీఆర్ కుటుంబానికి పోలేదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

### కేటీఆర్ వంటి నాస్తికులకు ఎందుకు ఓట్లు వేయాలి?

రాష్ట్రంలో 99శాతం మంది దేవుడ్ని నమ్మేవాళ్లే ఉన్నారన్న బండి సంజయ్ దేవుడంటనే నమ్మకం లేని కేటీఆర్ వంటి నాస్తికులకు జనం ఓట్లు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. కోట్ల రూపాయల ఆదాయం సంపాదించడానికే యాదాద్రి అభివృద్ధి చేశామని గతంలోనే ఈ మూరు?డు చెప్పాడంటూ కేటీఆర్‌పై మండిపడ్డారు. బంగారు తెలంగాణకు పట్టిన దరిద్రమే కేసీఆర్ కుటుంబమన్న సంజయ్ వారి అరాచకాలు, అహంకారంపై పోరాడి తరిమి కొట్టింది బీజేపీ యేనని గుర్తు చేశారు. తప్పతాగి కారు నడపడం వల్లే షెడ్డుకుపోయిందని రిపేర్‌కు కూడా పనికిరాదన్నారు. పాత సామానోళ్లు కూడా ఆ డొక్కు కారును కొనే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణలో ఏయే గ్రామానికి కేంద్రం నిధులిచ్చిందో ఏయే అభివృద్ధి పనులు చేపట్టామో వివరాలను వెల్లడిస్తామని కేటీఆర్‌కు దమ్ముంటే బీఆర్ఎస్ పాలనలో ఏ గ్రామానికి ఎంతెంత ఖర్చు చేశారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌ది అసలు కరీంనగరే కాదని ఆయన ఏనాడూ కరీంనగర్ ప్రజలను కలిసింది లేదని బండి సంజయ్ చెప్పారు. అలాంటి వారిని ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్ ప్రజలపై రుద్దేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. తాను ఎవరిని నిలబెడితే వాళ్లు గెలుస్తారన్న అహంకారంతోనే గత లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ బొక్కబోర్లాపడ్డారని ఇప్పటికీ ఆ పంథా వీడటం లేదని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మళ్లీ తండ్రీకొడుకులు డ్రామాలు ఆడుతున్నారని వారి మాటలను తెలంగాణ సమాజం నమ్మే పరిస్థితిలో లేదని బండి సంజయ్ మండిపడ్డారు ఒక్క ఓటమితోనే బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకని పరిస్థితులు నెలకొన్నాయని లోకల్‌గా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎక్కడెక్కడో వాళ్లను తీసుకొచ్చి పోటీ చేయించాలని చూస్తున్నారన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా పదికి పైగా స్థానాలు బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. త్వరలోనే అభ్యర్థులను ప్రకటించి ప్రచారం ప్రారంభిస్తామని బండి సంజయ్ తెలిపారు.

### బంగారు తెలంగాణను అప్పులపాలు చేసిన కేసీఆర్ ఫ్యామిలీ

కేసీఆర్ కుటుంబం బంగారు తెలంగాణను అప్పులపాలు చేసిందని బండిసంజయ్ మండిపడ్డారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికసంఘం నిధుల సర్పంచ్‌ల ఖాతాల్లోకి వెళ్లకుండా దారి మళ్లించడం వల్ల ఇప్పటికీ వారు కోట్లాది రూపాయల అప్పుల్లో మునిగిపోయారన్నారు. ఉద్యోగులకు, ఒప్పంద అధ్యాపకులకు సకాలంలో జీతాలే ఇవ్వలేదని సంజయ్ ఆరోపించారు.

# సీసీఐ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షునిగా మామిడి భీమిరెడ్డి




**హైదరాబాద్ :** జాతీయ వినియోగదారుల సమన్వయ సమాఖ్య (సీసీఐ) తెలంగాణ రాష్ట్రము నకు వర్కింగ్ కమిటీ అధ్యక్షునిగా మామిడి భీమిరెడ్డి నియమితులైనారు.మాసబ్ ట్యాంక్ వద్దగల రెడ్ క్రాస్ భవనము లో జాతీయ వినియోగదారుల సమన్వయ సమాఖ్య సీసీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం రౌండ్ టేబుల్ సమావేషం నిర్వహించారు.ఈ సమావేశానికి జాతీయ వినియోగదారుల సమన్వయ సమాఖ్య జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈససమావేశమునకు హాజరైె సభ్యులు తీసుకున్న పక్కా అభిప్రాయ తీర్మానం మేరకు ప్రీతి పాండ్యన్ గారిని నియమించారు.ఈ సందర్బంగా ప్రసంగిస్తూ సభ్యత్వము పొందిన వారికి మరియు రెడ్ క్రాస్ సంస్థ సీసీఐ సమన్వయముగా 29, 30 తేదీలలో వివిధ చట్టాలపై కల్తీలు కనుగొనుట మరియు నష్టం జరిగిన వినియోగదారుడు ఎక్కడ ఫిర్యాదు చేయాలి, నష్టపరిహారం ఏ విధంగా పొందాలి అనే అంశాలపై సుమారు 100 మంది శిక్షణ పొంది గ్రామీణ వినియోగదారులను వీరు చైతన్యము కలగజేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో వినియోగదారుల సంఘాల నాయకులు హాజరై వారి అభిప్రాయములు తెలిపారు.సమావేశంలో జాతీయ సీసీఐ ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు, తమిళనాడు నుండి సీసీఐ సీనియర్ జనరల్ సెక్రటరీ సెల్వరాజ్, సిసిఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు, సీసీఐ సీనియర్ జాయింట్ సెక్రటరీ శివపార్వతి, క్యాట్కో చైర్మన్ శంకర్ లాల్ చౌరాసియా, జాయింట్ సెక్రెటరీ విశ్వనాధర రాజు, సిసిఐ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ కొంతం వీరాస్వామి, సుజాత, నర్సింహారెడ్డి, ఐజాక్ రాజు, అరబు రాథోడ్, శిల్పారెడ్డి, సుప్రభా తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం సినిమాకు అవార్డుల పంట





ఆర్ఎక్స్ 100', 'మహాసముద్రం' చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. ఈ సినిమా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ తో కూడి వున్న నేపథ్యంలో వచ్చింది. థియేటర్స్ లో విడుదలై అక్కడ మంచి విజయం సాధించిన ఈ చిత్రం ఇటీవల పాపులర్ ఓటిటి డిస్నీ హాట్ స్టార్ లో కూడా విడుదలై ప్రపంచవ్యాప్త ప్రేక్షకులని కూడా అలరిస్తోంది. మా 'మంగళవారం', టెక్నీషియన్స్ సినిమా అని గర్వంగా చెబుతున్నాను!' అని దర్శకుడు అజయ్ భూపతి సక్సెస్ మీట్ లో చెప్పింది నిజం చేస్తూ ప్రతిష్ఠాత్మకంగా జరిగే జైపూర్ ఫిలిం ఫెస్టివల్ లో ఈ సినిమా నాలుగు అవార్డులని గెలుచుకుంది. అందులో ఈ సినిమాలో ఒక బోల్డ్ పాత్రలో నటించిన పాయల్ రాజపుత్ కి వుత్తమ నటి అవార్డు దక్కింది. అలాగే ఈ సినిమా సాంకేతికపరంగా కూడా ఎంతో బాగుంది అని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించారు. అందులో కూడా మూడు అవార్డులు ఈ సినిమా గెలుచుకుంది. చిత్ర నిర్మాతలు ముద్ర మీడియా వర్క్స్ స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ ఈ విషయాన్ని సంతోషంగా చెబుతూ అవార్డులు గెలిచిన వారి పేర్లు వెల్లడించారు... ఉత్తమ సౌండ్ డిజైన్ – రాజా కృష్ణన్, ఉత్తమ ఎడిటింగ్ – గుళ్ళపల్లి మాధవ్ కుమార్ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ – ముదసర్ మొహమ్మద్, సాంకేతిక పరంగా, నిర్మాణ పరంగా మంచి విలువలున్న చిత్రంగా 'మంగళవారం' ఇప్పటికే ప్రశంసలు అందుకోగా ఈ అవార్డులు కేవలం ఆరంభం మాత్రమే ఇంకా ముందు ముందు మరిన్ని అవార్డులు గెలుచుకుంటుందని తమ ఆనందం వ్యక్తం చేసారు చిత్ర దర్శకుడు, నిర్మాతలు.

# నటి కీర్తి సురేశ్‌కు భారీ ఫ్యాన్స్ ఫాలోయింగ్



మహానటి సినిమాతో దేశవ్యాప్తంగా బాగా క్రేజ్ తెచ్చుకున్న కీర్తి సురేష్ కెరీర్ ఒక్క అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనుకకు అన్నట్లుగా ఉంది. 2023లో తెలుగులో దసరా, భోళా శంకర్ రెండు సినిమాలు, తమిళంలో మామన్నన్ అనే మూడు సినిమాలు చేయగా ఈ యేడు తెలుగులో ఇప్పటికీ ఒక్క సినిమా కూడా సంతకం చేయకపోవడం గమనార్హం. గర్ల్ నెక్స్ట్ డోర్ వంటి క్యారెక్టర్లతో మొదలు పెట్టి నిత్యం వైవిధ్యభరిత పాత్రలను చేసుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్ మీద దృష్టి పెట్టింది. ఇప్పటికే తేరి అనే తమిళ సినిమా బాలీవుడ్ రిమేక్ బేబీ జాన్‌లో వరుణ్ దావన్‌తో కలిసి నటిస్తుండగా, ఓ వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది. అదే విధంగా తమిళంలో రఘు తాత, రివాల్వర్ రిటా, సైరెన్, కన్నివేడి వంటి నాలుగు చిత్రాలలో నటిస్తోంది కీర్తి సురేష్. ఇప్పటివరకు సౌత్ ఇండియా అన్ని ఇండస్ట్రీలలోను మంచి పాపులారిటీని సంపాదించుకున్న ఈ నటికి ఫ్యాన్ బేస్ భారీగానే ఉండగా సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటుంది. అయితే ఈ ఫ్యాన్స్ విషయంలోనే తాజాగా ఓ వార్త నెట్టింట బాగా వైరల్ అవుతున్నది. విషయానికి వస్తే.. కృష్ణ అనే ఓ వీరాభిమాని కీర్తికి డైహార్డ్ ఫ్యాన్. ఈ క్రమంలో కీర్తికి సోషల్‌మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో ఇప్పటివరకు 233 లేఖలు రాయడమే కాకుండా వాటికి రిప్లై ఇవ్వాలని చాలాసార్లు కోరాడు. చివరకు 234వ లెటర్‌కు స్పందించిన కీర్తి ఇంత ఆలస్యంగా సమాధానం ఇచ్చినందుకు క్షమాపణలు కోరింది. మీలాంటి అభిమాని నాకు లభించడం నా అదృష్టం అని, ఆ నెంబర్ నాకు ఫాంటసీ నెంబర్ అని చెప్పి తన అభిమానిని ఖుషీ చేసింది. సడన్‌గా కీర్తి ఓ ఫ్యాన్ కామెంట్స్‌ను చదివి సమాధానం ఇవ్వడంతో ఆమె ఫ్యాన్స్ చాలా హ్యాపీగా ఫీలవుతూ ఆమె ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తున్నారు.

## ఊరిపేరు భైరవకోన విడుదల తేదీల్లో మార్పు




సంక్రాంతి పండగ నాడు నాలుగు సినిమాలు విడుదల య్యాయి. అయితే అప్పుడు ఐదో సినిమా రవితేజ నటించి న 'ఈగల్' కూడా విడుదలవ్వాల్సి వుంది కానీ, నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ ఆ సినిమా నిర్మాతల మధ్య సయోధ్య కుదిర్చి 'ఈగల్' సినిమాని వాయిదా వేసుకోమని చెప్పారు. అప్పుడు పోటీ లేకుండా చేస్తామని కూడా ఆ సినిమా నిర్మాతకి హామీ ఇచ్చారు. తరువాత 'ఈగల్' ఫిబ్రవరి 9న విడుదల చెయ్యాలని నిర్ణయించుకొని ఆ తేదీని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థ. తరువాత సందీప్ కిషన్ తన సినిమా 'ఊరి పేరు భైరవకోన' అనే సినిమాని ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాకి నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు విఐ ఆనంద్. ఇది ఒక ఫాంటసీ నేపథ్యంలో తీసిన సినిమా. ఈ సినిమా ప్రచా రాలు కూడా మొదలెట్టేసారు, ఫిబ్రవరి 9 తప్పితే మాకు ఇంకా వేరే తేదీ లేదు విడుదల చెయ్యడానికి అని కూడా ఒక ప్రచార ఈవెంట్ లో చెప్పేసాడు సందీప్ కిషన్. ఇది తెలిసి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కొన్ని రోజుల క్రితం, నిర్మాతల మండలికి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ కి ఒక లేక రాశారు. అందులో తన సినిమా 'ఈగల్' విడుదలప్పుడు పోటీ లేకుండా చేస్తామని మాటిచ్చారు, ఆ మాట నిలబెట్టుకోండి అని చెప్పారు. అందుకోసమని ఈరోజు నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ సమావేశం నిర్వహిస్తున్నారు. అందులో 'ఊరు పేరు భైరవకోన' సినిమా విడుదల వాయిదా వేసుకోమని ఆ సినిమా నిర్మాతకి చెపుతారని తెలిసింది. అతను కూడా ఇంకో కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారని కూడా తెలిసింది.

# సూర్య జోడీగా జాన్వీ కపూర్ .. కోలీవుడ్ ఎంట్రీ!



జాన్వీ కపూర్ కి బాలీవుడ్ లో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. తెలుగు తెరపై ఆమెను చూడటానికి ఇక్కడి ప్రేక్షకులు ఎంతో ఆసక్తిని చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె 'దేవర' సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం .. ఫస్టులుక్ తోనే కుర్రాళ్ల మనసులను కొల్లగొట్టడం జరిగిపోయింది. ఈ సినిమాకి ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అంతా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ కోలీవుడ్ ఎంట్రీకి కూడా రంగం సిద్ధమవుతూ ఉందనే టాక్ బలంగా వినిపిస్తోంది. బాలీవుడ్ డైరెక్టర్ ఓం ప్రకాశ్ తమిళంలో సూర్య హీరోగా ఒక సినిమా చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఆల్రెడీ కథా చర్చలు ముగిశాయని అంటున్నారు. ఈ సినిమాలో కథానాయికగా జాన్వీని ఎంపిక చేయడం జరిగిపోయిందనే ఒక టాక్ కాస్త గట్టిగానే వినిపిస్తోంది ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసే ఆలోచన ఉండటం వలన, కథానాయికగా జాన్వీని తీసుకున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం సూర్య 'కంగువా' సినిమాకి సంబంధించిన పనులతో బిజీగా ఉన్నాడు. ఆ తరువాత ఆయన ఈ ప్రాజెక్టుతోనే సెట్స్ పైకి వెళ్లనున్నాడని అంటున్నారు. మొత్తానికి కోలీవుడ్ ఎంట్రీ కూడా గట్టిగానే ఉండేలా జాన్వీ ప్లాన్ చేసుకుందన్న మాట.

# మరింత చురకుగా సమంత



అగ్ర నటీమణుల్లో ఒకరైన సమంత ఎయిర్ పోర్టు నుండి వస్తున్నప్పుడో, వెళుతున్నప్పుడో ఫోటోలు సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. సమంత మయోసిటిస్ అనే వ్యాధితో బాధపడుతూ అందుకోసమని ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్న సంగతి కూడా తెలిసిందే. ఆమె చివరి సినిమా 'ఖుషి' విడుదలైంది, ఆ తరువాత ఆమె సినిమాలు ఏమీ కొత్తవి ఒప్పుకోలేదు, కానీ నిర్మాతగా కొన్ని సినిమాలు చేస్తాను అని చెప్పారు.

ఈమె చెయ్యాల్సిన సినిమా ఒకటి ఇప్పుడు శృతి హాసన్ చేస్తున్నారు. అంటే సమంత ఇప్పట్లో సినిమాలు చేసే పరిస్థితి కనిపించడం లేదు అని తెలుస్తోంది. అయితే ఇంతకీ సమంత మళ్ళీ వెండితెర మీద కనిపించదా, అనే సందేహం కూడా ఆమె అభిమానుల్లో చోటుచేసుకుంటోంది. ఎందుకంటే ఆమె చివరి సినిమా 'ఖుషి' గత సంవత్సరం సెప్టెంబర్ 1న విడుదలైంది. ఆ సినిమా విడుదలవ్వకముందే సమంత అమెరికా వెళ్లి అక్కడ విశ్రాంతి తీసుకుంది. మళ్ళీ ఇండియా వచ్చింది, ఇక్కడ సినిమాలు చెయ్యడం లేదు కానీ, చాల చురుకుగా సామజిక మాధ్యమాల్లోనూ, అలాగే కొన్ని షోస్ లో కనపడుతూ అభిమానులను అలరిస్తున్నారు.

# ఆగస్టులో విడుదలకు సిద్ధంగా పుష్ప-2




టాలీవుడ్‌లో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'పుష్ప.. ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన పుష్ప.. ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పరాజ్‌గా మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు.

ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించేశారు మేకర్స్. ఈ సందర్భంగా పుష్ప రాజ్ తన రూల్‌ను ప్రారంభించడానికి ఇంకా 200 రోజులు మిగిలి ఉందంటూ మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.

ఇక ఈ పోస్టర్‌లో ఒక కొండపై పులి కనిపిస్తున్నట్లు ఉంది. కాగా ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. ÷ఎప్ప.. ది రూల్ కోసం రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ నుంచి ఫస్ట్ పార్టును మించిపోయే మరో చార్ట్ బస్టర్ ఆల్బమ్ రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.

ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా నటించిన కన్నడ సోయగం రష్మిక మందన్నా సీక్వెల్‌లో మరోసారి ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుంది.

# ప్రో.కోదండరాంకు విద్యాశాఖనా.. మున్సిపల్ శాఖనా..?



- ఎమ్మెల్సీ కోదండరామ్‌కు త్వరలోనే మంత్రి యోగం
- కసరత్తులు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధిష్టానం
- మంత్రివర్గ విస్తరణలో కేబినెట్‌లోకి ప్రొఫెసర్ కోదండరామ్

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

తెలంగాణ ఉద్యమ రథసారథి జేఏసీ చైర్మన్, సకల జనుల సమ్మె సేనాని, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత ఆచార్యులు కొదండరామ్ మంత్రి కానున్నట్లు తెలంగాణ సమాజం అంతా భావిస్తోంది. ఈ మేరకు ఆయనకు మంత్రి మండలిలోకి అవకాశం కల్పిస్తారని, అంతేకాకుండా కీలకమైన విద్యాశాఖ లేదా మున్సిపాల్ శాఖను కట్టబెట్టనున్నట్లు విశ్వాసనీయమైన సమాచారం. ఇప్పటికే ఈ దిశగా టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

### విద్యాశాఖ మంత్రిగా ఆచార్యుడు..

గత పదేళ్లలో విద్యాశాఖ మంత్రిగా ఓ మహిళా ప్రజాప్రతినిధి శాఖను సమర్థంగా నడపలేకపోయారనే అపవాదు ఉంది. ఆమె చదివింది ఇంటర్ అయినా విద్యార్థులకు, నిరుద్యోగులకు శాఖ పరంగా ఏమాత్రం న్యాయం చేయలేకపోయారన్న విమర్శలు పెద్ద ఎత్తున మూటగట్టుకున్నారు. దీంతో ఈసారి విద్యాశాఖను ఉన్నత విద్యావంతుడు, రిటైర్డ్ ఉస్మానియా ప్రొఫెసర్, పొలిటికల్ సైన్స్ ఆచార్యులు కొదండరామ్‌కు కట్టబెట్టే యోచనలో సర్కారు ఉన్నట్లు సమాచారం.

### విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకే..

ఫలితంగా దారి తప్పిన విద్యాశాఖను మళ్లీ పట్టాలెక్కించి లక్షలాది విద్యార్థులకు న్యాయం చేయడంతో పాటు విద్యవ్యవస్థకు బలమైన పునాదులు వేయగలరని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని సమాచారం.

### పురపాలక శాఖ మంత్రిగా ఉద్యమసారథి..

మరోవైపు మున్సిపల్ శాఖ మంత్రిగా కోదండరామ్ పేరును సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల భావిస్తున్నాయి. గత పదేళ్లుగా, రెండు పర్యాయాలు ఈ శాఖను ఏలిన మాజీ మంత్రి కేటీఆర్ పురపాలికలను నిర్లక్ష్యం చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలున్నాయి. ఇప్పటికీ రాష్ట్రంలోని చాలా బల్దియాల్లో కనీస వసతులు లేక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నట్లు జనం గగ్గోలుపెడుతున్నారు.

### పురపాలక మాజీ మంత్రి కేటీఆర్ పూర్తిగా విఫలం..

ఈ క్రమంలోనే మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పూర్తిగా విఫలమయ్యారనే భావన ప్రజల్లో నాటుకుపోయింది. ఇదే సమయంలో జీహెచ్‌ఎంసీ పరిధిలోనూ ఫ్లైఓవర్లు, స్కైవేలు మినహా రోడ్ల మీద పెద్దగా దృష్టి సారించలేదన్న అభిప్రాయం జనంలో ఉంది. గుంతలుగా ఉన్న రోడ్ల మీద ప్రయాణ సమయంలో ప్రాణాలు పోయిన దాఖలాలు ఉండటంలో గ్రేటర్ వాసులు కేటీఆర్ పాలనపై మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహించి జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టడంతో పాటు టౌన్ ప్లానింగ్ ఇతర విభాగాలలో అవినీతి భారీ స్థాయిలో ప్రోత్సహించారన్న ఆరోపణలు ఉన్నాయి. కేటీఆర్ పాలనలో జిహెచ్ఎంసి పూర్తిగా అవినీతి మాయమై భ్రష్టు పట్టిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి.

### అధికార యంత్రాంగంతో అప్పటి మంత్రి సమన్వయలోపం..

గ్రేటర్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రధాన టౌన్ ప్లానింగ్ అధికారి, సహాయక టౌన్ ప్లానింగ్ అధికారులను సమన్వయం చేసి మహానగరాన్ని, హైదరాబాద్ సిటీని అభివృద్ధి చేయడంలో కేటీఆర్ మరింత మెరుగ్గా పనిచేయాల్సిందని పోయి అవినీతి అక్రమాలే లక్ష్యంగా పనిచేశారని నగర వాసులు భావిస్తున్నారు. అయినప్పటికీ నగర ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించినప్పటికీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్ల శాతం గణనీయంగా పెరగడం గమనార్హం.

### రేవంత్ పరిశీలనలో కోదండరామ్ పేరు..

వీటన్నింటి దృష్ట్యా రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభివృద్ధి, గ్రేటర్ నగరంలోని రోడ్లు, వీధి దీపాలు, మౌలిక వసతులు, రవాణా, తదితర సమస్యలపై మరింత కృషి చేస్తే బాగుండేదన్న అభిప్రాయం స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే కోదండరామ్ చేతికి మున్సిపాలిటి శాఖను అప్పగించేందుకు రేవంత్ సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఎమ్మెల్సీగా ఉన్న కొదండరామ్, తెలంగాణ మంత్రివర్గంలో కీలకమైన శాఖలతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు మెరుగైన, నిజాయితీతో కూడిన పరిపాలన అందించనున్నట్లు అధికార వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# రోగులకు శాపంగా మారిన మందుల కొరత

- అశుభ్రంతో తాండవిస్తున్న ఆసుపత్రి ప్రాంగణాలు
- ఖరీదైన మందులు మెడికల్ షాప్ నుంచి కొనాల్సిందే
- అందుబాటులో లేని టిబి మందులు
- బెడ్ షీట్ మార్చాలన్న డిశ్చార్జ్ అయిన ఓ రేటు చెల్లించాల్సిందే
- రోగులను పీక తింటున్న సిబ్బంది
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పేరుకే ఉచితం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రం వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అరకొర సౌకర్యాలు మందుల కొరత రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అనారోగ్యంతో ఆస్పత్రులకు వచ్చే రోగులకు ముఖ్యంగా మందుల కొరత వేధిస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రుల బాట పట్టి అక్కడి దోపిడికి గురై సర్వస్వం కోల్పోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు సిబ్బంది చేతివాటం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో గతంలో కంటే ప్రస్తుతం రోగుల సంఖ్య రెట్టింపయ్యింది. పెరిగిన రోగుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులు కల్పించడంలో వైద్యాఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ఇక జిల్లా ఆస్పత్రులతో పాటు ఇతర దవాఖానాల్లో మందుల కొరత రోగులను ఇబ్బందులకు గురి చేస్తోంది. గతంలో మందులను బయట తెచ్చుకోమనే వారు కానీ దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో సిబ్బంది ఉన్న మందులతో నెట్టుకొస్తున్నారు. అయితే కొన్ని అత్యవసర మందులు మాత్రం బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని రోగులు, వారి బంధువులు అసహాయతను వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని రోజుల కిందటి వరకు నీడిల్, కాటన్, సెలైన్‌తో సహా ఇతర మందులు, మాత్రలను సైతం బయట నుంచే రోగులు తెచ్చుకునేవారని, దీనిపై విమర్శలు తీవ్రమవడంతో పరిస్థితిలో కొంత మార్పు వచ్చినను పూర్తిస్థాయిలో మందులు అందుబాటులోకి తీసుకురావాల్సి అవసరం ఉందని సమాచారం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు మందుల కొరత ఇబ్బందుల వల్ల తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రికి వెళు న్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ ఆస్పత్రులు పలు రకాల టెస్ట్‌లు చికిత్సల పేరుతో కళ్ళుబైర్లు కమ్మె బిల్లులు వేసి నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. ఇక ప్రభుత్వ ఆస్పత్రులలో రోజు రోజుకు పెరుగుతున్న రోగుల రద్దీతో అవసరమైన వారికి బెడ్లు దొరకని పరిస్థితి నెలకొంది. అలాగే పారిశుద్ధ్యం విషయంలో ఆస్పత్రుల సిబ్బంది సరిగా పట్టించుకోక పోవడంతో రోగులతో పాటు వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు సిబ్బంది చేతివాటంతో రోగుల అవస్థలు వర్ణనాతీతం. బెడ్ షీట్ మార్చాలన్న, బెడ్ ఇవ్వాలన్న, ఆడపిల్ల పుడితే ఓ రేట్, అబ్బాయి పుడితే మరోరేటు వసూలు చేస్తు రోగులకు, వారి బంధువులకు చుక్కలు చూపిస్తున్నారు. మందుల కొరతతో పాటు సిబ్బంది చేతివాటంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగ క్షయ చికిత్సలో వాడే మందులకు తీవ్ర కొరత ఏర్పడడంతో రోగులు నిస్సహయ స్థితిలో కూరుకుపోయారు. క్షయవ్యాధిగ్రస్తులు ప్రతి నిత్యం క్రమం తప్పక మందులు వాడాల్సి ఉండగా మందుల కొరత తీవ్రంగా ఏర్పడడంతో రోగుల చికిత్సలు ఆగిపోయాయని దీంతో వ్యాధి వ్యాపించేందడమేకాక రోగులకు ప్రాణాపాయం సంభవించే ప్రమాధం ఉందని వైద్యసిబ్బంది తెలుపుచున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొన్ని నెలలుగా ఎక్ పైరీకి 20-25 రోజుల ముందు బలవంతంగా మాత్రలను మింగించిన సిబ్బంది కొన్ని వారాల నుండి మందులు లేవని పూర్తిగా చేతులెత్తేయడంతో నల్గొండ జిల్లాలో పలువురు యండిఅర్ వ్యాధిగ్రస్తులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో యండిఅర్ మందులు అందుబాటులో లేవని విధిలేని పరిస్థితిలో బయటి కొనుకోవాలని సిబ్బంది సూచించడంతో భారీ ఖరీదైన ఈ మందులను కొనేందుకు ఆర్థిక స్తోమత లేని పేద రోగులకు కళ్ళ ముందే మృత్యువు ముంచుకురాగా మాటరాని స్థితిలో నిశ్చేష్టులైన్నారు. ఈ మందుల కొరత విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యంత భయంకరమైన క్షయ వ్యాధి భారిన పడిన వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడడంతో పాటు ఆరోగ్య సమాజ స్థాపనకు చోరవ చూపాలని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న అన్ని రకాల మందుల కొరతను తీర్చి అన్ని ఆస్పత్రులలో మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని రోగులు, వారి బందువులు కోరుచున్నారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్‌ని కలిసిన విద్యుత్ శాఖ అధికారులు

- ఉద్యోగుల వయసు పరిమితి 58 మందికి తగ్గించాలని వినతి
- ఉద్యోగుల రిటర్మెంట్ పరిమితి పెంచడం వల్ల నిరుద్యోగులు పెరిగిపోతున్నారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉద్యమ నేత, జేఏసీ చైర్మన్ ప్రో.కోదండరాం కు ఎమ్మెల్సీ గా నియమించడంతో విద్యుత్ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాంజీ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు చాలా అన్యాయం జరిగిందని అందుకోసమే ప్రభుత్వ మార్పు జరిగిందన్నారు. నిరుద్యోగుల కోసం ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉద్యోగుల భర్తీకి పెద్దపీట వేయాలని సూచించారు. అందులో భాగంగా ఉద్యోగుల వయసు పరిమితి 61 సంవత్సరాల నుండి 58కి తగ్గించాలని కోరారు. ఇలా తగ్గించడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అదేవిధంగా రిటర్మెంట్ ఉద్యోగులను కేవలం సలహాదారులుగా తీసుకోవాలని వాళ్లకు ఉద్యోగంలో కొనసాగింపును చేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఇంజనీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నెహ్రూ. ఫార్మాసిటీ సర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్

- అభివృద్ధి పేరుతో అప్పుల ఊబిలోకి నెట్టారు
- ముషీరాబాద్ బూత్ సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,(ప్రశ్న న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. కానీ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. సోమవారం నాడు బాగ్ లింగం పల్లిలోని వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వాజీ హుస్సేన్, కల్పన యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... విద్య, వైద్యాన్ని కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ఆస్తులు, సంపద సృష్టిస్తే బీఆర్ఎస్ విధ్వంసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ కోసం ప్రతి కార్యకర్త కష్ట పడతారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం చరిత్రాత్మక నియోజకవర్గమని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం గర్వకారణమని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చెసింది ఆనాటి కాంగ్రెస్ నాయకులేనని అన్నారు. కృష్ణ , గోదావరి నుంచి కాంగ్రెస్ నీళ్లు తెచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ హైదరాబాద్‌కి చుక్క నీళ్లు తెలేదని విమర్శించారు. చదువుకోవడానికి కళాశాలలు పెట్టి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. హైటెక్ సిటీ కంప్యూటర్ రంగాన్ని మొదట కాంగ్రెస్ తెచ్చిందని గుర్తుచేశారు. ఇక్కడ పరిశ్రమలు రావడానికి కారణం ఆనాటి కాంగ్రెస్ నాయకులేనని భట్టి విక్రమార్క తెలిపారు.

# ఇండియా కూటమిలో అప్పుడే బీటలు

- బిజెపి శక్తివందన్ వర్క్‌షాపులో కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** విపక్షాలు పెట్టుకున్న ఇండియా కూటమి అప్పుడే విచ్ఛిన్నం అవుతోందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నాడు శక్తి వందన్ వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహిళా రుణాలు, ముద్రా యోజన లోన్లపై అవగాహన కల్పించారు. ఒక్కో జిల్లా నుంచి 15మంది ప్రతినిధులను బీజేపీ నాయకత్వం నియమించింది. ఈ కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో అనేక కుంభకోణాలు జరిగాయని.. ఆ కుంభకోణాల వల్లే అధికారానికి దూరం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై విసిగి పోయిన ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని తెలిపారు. సమర్థవంతంగా కరోనాను మోదీ ఆధ్వర్యంలో ఎదుర్కొన్నామని చెప్పారు. స్వయంగా ప్రధాని వచ్చి వ్యాక్సిన్ తయారు చేసే కంపెనీలను సందర్శించి వారికి ధైర్యం ఇచ్చారన్నారు. మోదీని విమర్శించే ధైర్యం విపక్షాలకు లేదన్నారు. ఏదో ఓ రకంగా మోదీపై కొన్ని పార్టీల్లోని నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి అవినీతి లేకుండా మోదీ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలలో కనీసం రోడ్లు కూడా ఉండేవి కావని.. ఇప్పుడు పెద్ద ఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588